# నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యటన




16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

ఆదివారం 11, ఆగష్టు 2024 16 పేజీలు

# ఇసుక బొక్కుతున్న.. బకాసురులు



**నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ముసుగులో... మామూళ్ల మత్తులో మైనింగ్, రవాణా, ఖాకీలు..**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
వంద రూపాయలకు నాలుగు కిలోల ఉల్లిగడ్డలంటూ, నాలుగు చక్రాల బండిపై ఉల్లిగడ్డలు అమ్మినోడు బిఆర్ఎస్ పాలనలో ఇసుకదందాతో కోట్లకు పడగలెత్తిండు. నేడు అధికార కాంగ్రెస్ పార్టీ ముసుగులో ఇసుక మాఫియా అవతారమెత్తి కోట్లు దండుకుంటున్నారు. ఈ రెండు పార్టీలకు చెందిన ఇసుక మాఫియాకు జండాల రంగు వేరే కానీ, వ్యాపారం మాత్రం ఇసుక అక్రమ దందానే. నిత్యం ఖమ్మం శ్రీశ్రీ విగ్రహం బైపాస్‌రోడ్డు మొదలుకుని అల్లిపురం క్రాస్‌రోడ్డు, కోదాడ క్రాస్ రోడ్డు, వెంకటగిరి క్రాస్‌రోడ్డు, మున్నేరు రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన, ఖమ్మం రూరల్ మండలం కేంద్రియ విద్యాలయం సమీపాన వందలాది లారీల లోడ్‌లను దిగుమతి చేసుకుంటూ ఆయా ప్రాంతాల్లో ఇసుక వ్యాపార అడ్డాలుగా మలుచుకుని దందా కొనసాగిస్తున్నారు.

2 లో..



2 లో..

# నాన్ కోపరేటివ్ బ్యాంక్!

రైతు కోసం రైతుల భాగస్వామ్యంతో నడిచే కో ఆపరేటివ్ బ్యాంకులు కొన్ని రుణమాఫీ క్లియరెన్స్ ఇచ్చే విషయంలో రైతులకు నాన్ కోపరేషన్ బ్యాంకులుగా నిలుస్తున్నాయని రైతులు అంటున్నారు. రుణం ఇచ్చేటప్పుడు కూడా భూమికి సంబంధించి అడగనన్ని ఆధారాలు రుణమాఫీ క్లియరెన్స్ కోసం బ్యాంకు అధికారులు అడుగుతున్నారని రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో వాణిజ్య బ్యాంకులే సరళంగా వ్యవహరిస్తూ రైతులకు వేగంగా రుణమాఫీ క్లియరెన్స్‌తో పాటు కొత్త రుణాలు ఇస్తున్నాయని ఆయా రైతులు పేర్కొంటున్నారు.

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

**కమర్షియల్ బ్యాంకులే నయం**
**రుణమాఫీ క్లియరెన్స్ కోసం రైతుల అవస్థలు**
**కొరవడిన డీసీసీబీ దిశా నిర్దేశం...!**

ఇతర వాణిజ్య బ్యాంకులు రుణమాఫీ పొందిన రైతుకు క్లియరెన్స్ ఇవ్వడంతో పాటు కొత్త రుణం ఇచ్చేందుకు, ఆ రైతు నుండి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో మాత్రమే అడుగుతున్నారని వారు అంటున్నారు. అదే కొన్ని కోపరేటివ్ సొసైటీ బ్యాంకుల్లో అధికారులు మాత్రం రుణమాఫీ పొందిన

# ఉలిక్కిపడ్డ ఖమ్మం

**ఆన్‌లైన్‌లో గంజాయి రవాణా**
**ఖమ్మంలో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
గంజాయి రవాణాకు కేంద్రంగా కొనసాగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆన్‌లైన్‌లో హైరాయిన్ మత్తు పదార్థా రవాణాతో మారోమారు సంచలనం సృష్టిస్తోంది. ఖమ్మంకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డార్క్‌వెబ్ ద్వారా హెరాయిన్ డ్రగ్స్‌ను ఆర్డర్ చేయడం ఆర్డర్ చేసిన దానిని ఆన్‌లైన్‌లో ఆ డ్రగ్‌ను డెలవరీ చేస్తుండగా పోలీసులు రెండు రోజుల క్రితం పట్టుబడటం సంచలనం సృష్టిస్తోంది.

16వ పేజీలో...

# కొత్త రైల్వేలైన్ ప్రాజెక్టు వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఎంతో మేలు

**- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్**
**- నూతన రైల్వేలైన్ ప్రాజెక్టుల మంజూరుకు కేబినెట్ నిర్ణయం**



8వ పేజీలో...





# ఇసుకను బొక్కుతున్న బకాసురులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇసుక అక్రమ వ్యాపారాన్ని నిరోధించాల్సిన మైనింగ్ శాఖ, పోలీస్, రవాణాశాఖ మామూళ్ల మత్తులో జోగుతోంది. అలాగే ఇసుక అక్రమ రవాణా జరిగే పోలీస్ స్టేషన్‌లకు ఎప్పటికప్పుడు మామూళ్లు అందుతున్నాయి. ఫలితంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇసుక అక్రమ దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. కొంత మంది మాఫియా ఇసుకను ఖమ్మం నుంచి హైద్రాబాద్‌కు తరలిస్తున్నారు. అక్కడ ఇసుకకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో రవాణా చేసి కోట్లు దండుకుంటున్నారు. ప్రధానంగా హైద్రాబాద్‌కు నగర శివారు ప్రాంతాలైన హయత్‌నగర్, కొత్తపేట, కోకోపేట, పెద్ద అంబర్‌పేట అడ్డాలుగా చేసుకుని విక్రయిస్తున్నారు.

గోదావరి వరదల కారణంగా పినపాక, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం ఏరియాల రిచ్‌ల నుంచి రవాణా అయ్యే ఇసుక ఆగిపోవడంతో వీరి దందా రెట్టింపు స్థాయిలో యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రధానంగా ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి సమీపంలోని మున్నేరు వద్ద పోలంపల్లి, లింగాలలో ఇసుక రిచ్‌లు ఉన్నాయి. ఇక్కడి నుంచి ఇసుకను బోనకల్ నాగులవంచ మీదుగా ఇసుక లారీలు ఖమ్మం చేరుతున్నాయి. అలాగే పొలంపల్లి రీచ్ నుంచి పెంట్యాలవారి గూడెం, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామం నుంచి ఇసుక రవాణా ఖమ్మం చేరుస్తున్నారు. దీంతో పాటు జిల్లాలోని చిన్న మండవ ప్రాంతం నుంచి నాగులవంచ మీదుగా ఖమ్మం చేరుతోంది. పెద్ద మండవ రీచ్ నుంచి బాణాపురం, కమలాపురం, కిష్టాపురం, లక్ష్మీపురం నుంచి జిల్లా కేంద్రంకు తరలిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రాంతమైన కంచికచర్ల మున్నేరు నుంచి ఎర్రుపాలెం, మధిర మీదుగా వైరా చేరుతోంది. ఇక్కడి నుంచి ఇసుక ఖమ్మం జిల్లాతో పాటుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు ప్రాంతాలకు ఇసుకను సరఫరా చేస్తున్నారు. ఇసుక రవాణా చేయాలంటే తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుని టన్నుల ప్రకారం ఇసుకకు ధర చెల్లించాల్సి ఉంది. టీజీ ఎండిసి అధికారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తును పరిశీలించి క్రమ పద్ధతిన దీంతో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది.

**- ప్రభుత్వ ఆదాయానికి గండి -**

టీజీ ఎండిసికి ట్యాక్స్ చెల్లించకుండానే 14టైర్ల టిప్పర్లపై 50టన్నుల వరకు ఇసుకను ఓవర్‌లోడ్ చేస్తున్నారు. అలాగే 12టైర్లు, 10టైర్లు ఉన్న లారీల ద్వారా 20టన్నుల నుంచి 410టన్నుల వరకు ఓవర్‌లోడ్ చేసి కోట్లాది రూపాయలను దండుకుని ప్రభుత్వానికి ఎగమానం పెడుతున్నారు. 15రోజుల క్రితం టన్ను ఇసుక ధర 15వందల నుంచి 16వందల ధర ఉండేది. నేడు టన్ను ఇసుక ధర 2వేల నుంచి 22వందల పలుకుతోందంటే వారి అక్రమ సంపాదన ఏస్థాయిలో ఉందో అర్థమవుతోంది.

**- రాజామార్గాన ఇసుక రవాణా -**

అధికార పార్టీ ముసుగులో రాజామార్గానే ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. మైనింగ్, ఖాకీ, రవాణా శాఖల కనుసన్నల్లోనే ఇసుక రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇసుకతో నింపిన 10భారీ వాహనాలకు ఒక పాసింగ్ ఇవ్వడానికి కారులను ఏర్పాటు చేసుకుని, ముందుగా మాట్లాడుకున్న ప్రకారం ఆయా సెంటర్లలో అధికారులకు మామూళ్లు ఇచ్చుకుంటూ కారులో ఉన్న సదరు బ్రోకర్ ఇచ్చే సంకేతాలను బట్టి ఇసుకను యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. కొంతమంది బ్రోకర్లు అమాత్యుల అనుచరులమంటూ వారితో కలిసి దిగిన ఫోటోలను, వీడియోలను చూపిస్తూ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. కొందరు ఇసుక మాఫియా దారులు జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు వివిధ ప్రాంతాల్లో అనధికారికంగా ఇసుకను రాసులుగా నిల్వ చేసుకుని ట్రాక్టర్ల ద్వారా ట్రక్కు లెక్క విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారు.

**- నిర్మాణదారుల గగ్గోలు -**

ఒకేసారి ఇసుక రేటును రెట్టింపు స్థాయిలో పెంచడంతో, ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న పేద, మధ్య తరగతి గృహ యజమానులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే సిమెంట్, స్టీల్, కంకర ధరలతో పాటు కూలీల రేట్లు పెరిగిపోవడంతో పాటు ఇంటి నిర్మాణానికి ప్రధానంగా వినియోగించే ఇసుకకు కృతిమ కొరత సృష్టించి అధిక రేట్లకు విక్రయించడంతో కొందరు ఆభారాన్ని మోయలేక ఇండ్ల నిర్మాణాలను మధ్యలో అర్ధాంతరంగా నిలిపివేస్తున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఇసుకదందాను కట్టడి చేసి ఇసుక ధర అందుబాటులో ఉండేలా చూడాలని ఇండ్ల నిర్మాణ దారులు కోరుతున్నారు.



# ఖమ్మంలో నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల అరెస్ట్

**ఖమ్మం, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

ఖమ్మంలో హల్‌చల్ చేసిన నకిలీఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఆహార తనిఖీ అధికారులమంటూ ఖమ్మంనగరంలోని కింగ్ దర్బార్ హోటల్‌లో ఆకస్మిక తనిఖీ చేసి హోటల్‌లో నిర్వాహకులను హడలెత్తించారు. కుళ్లిపోయిన మాంసం, కాలం చెల్లిన నిత్యావసర సరుకులు వినియోగిస్తున్నారంటూ హోటల్ యజమానిపై ఫైర్ అయ్యారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని మండిపడ్డారు. బెంబేలెత్తిన హోటల్ యజమానికి ఎక్కడో తేడా కొట్టింది. మీ హోటల్ నిర్వహణలో లోపాలు ఉనానయని హైద్రాబాద్ నుంచి తమను ఆకస్మిక విచారణ చేయని ఆదేశాలు రావటంతో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. విచారణ నివేదిక అనుకూలంగా ఇవ్వాలంటే రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ సిసి, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు తలా యాభైవేలు ఇవ్వాల్సి ఉంటుందన్న ఫేక్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హోటల్ నిర్వాహకులకు తెలిపారు. అనుమానం వచ్చిన హోటల్ యజమాని స్థానిక ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్‌కాల్ ద్వారా సమాచారం చేరవేశారు. తమ శాఖ నుంచి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు ఏమీ లేవని స్పష్టం చేసిన జిల్లా స్థాయి ఆహార తనిఖీ అధికారి కిరణ్‌కుమార్ దీంతో కంగుతున్న హోటల్ నిర్వాహకులు వెంటనే చేరుకున్నారు. కేటుగాళ్లను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసిన హోటల్ యజమాని జుబేర్‌ఖాన్ సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి నలుగురు కేటుగాళ్లను అర్బన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన నిందితులు గతంలోనూ ఇలాంటి దాడులకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. పట్టుబడిన నిందితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన గుగులోత్ మోహన్‌రావ్, బానోత్ రామస్వామి, సపావత్ యువరాజ్, అజ్మీరా యువరాజ్ సింగ్‌గా పోలీసులు గుర్తించారు. సంబంధిత కేటుగాళ్లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాన్ కో-ఆపరేటివ్ బ్యాంక్..!

**(మొదటి పేజీ తరువాయి..)**

రైతుల నుండి క్లియరెన్స్ ఇచ్చేందుకు పట్టాదారు పాస్‌బుక్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఇవన్నీ రెండేసి కలర్ జిరాక్స్‌లు అడగటంతో పాటు ధరణి పోర్టల్ నుంచి వన్‌బి ప్రతితో పాటుగా, ఈసీ కూడా తేవాలని అడుగుతున్నారని అంటున్నారు. దీంతో రైతులు రుణమాఫీ క్లియరెన్స్ పొందడానికి తిరిగి కొత్త రుణం తీసుకోవడానికి ఆయా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఆయా బ్యాంకు అధికారులు కోరిన విధంగా ఈ ఆధారాలన్నీ తీసుకురావడం రైతులకు ఇబ్బందికరగా మారటమే కాక అవన్నీ సమర్పించిన తర్వాత కూడా 10 నుంచి 20రోజుల తర్వాత బ్యాంకుకు రావాలని కొందరు బ్యాంకు అధికారులు రైతులకు చెప్పడం వారిని ఆవేదనకు గురిచేస్తుంది. కోపరేటివ్ సొసైటీ కొన్ని బ్యాంకుల్లో రైతులకు సకాలంలోనే క్లియరెన్స్ ఇచ్చి రుణాలు ఇస్తుండగా, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సొసైటీ బ్యాంకుల్లో మాత్రం ఇటువంటి నిబంధనలు పెట్టి రైతులను అవస్థలపాలు చేస్తున్నారని కొందరు రైతులు ప్రభాతవార్తకు తెలియజేశారు. పెనుబల్లి, కారాయిగూడెం, కల్లగూడెం, వేంసూరు తదితర సొసైటీ బ్యాంకుల పరిధిలోని రైతులు తాము ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితి జిల్లాలోని మరికొన్ని మండలాల్లో కూడా రైతులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఈ ఆర్థిక సంవత్సరం లోపల మార్చి నెలలో వడ్డీ చెల్లించిన రైతులకు సైతం ఈ ఆధారాలన్నీ కావాలంటూ అధికారులు తమ చుట్టూ తిప్పుకుంటున్నారని కొత్త రుణం ఇవ్వకుండా కాలాయాపన చేయడం అన్యాయం అంటూ ఆయా రైతులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై ఆయా సొసైటీ బ్యాంకుల పరిధిలోని ఉన్నతాధికారులను వివరణ అడిగితే నిబంధనలు అలాగే ఉన్నాయి దీనిపై ఉన్నతాధికారుల నుంచి ఏదైనా సూచనలు వస్తే తప్ప తామేమి చేయలేమంటూ కూడా సమాధానం చెబుతున్నారు. రైతులకు చేయూతనిచ్చే దానికి ఏర్పడిన రైతుల బ్యాంకుల్లో పరిస్థితి ఇలా ఉంటే లాభాలే ధ్యేయంగా నడిచే వాణిజ్య బ్యాంకుల్లో రైతు రుణమాఫిపై క్లియరెన్స్ ఇవ్వడంతో పాటు కొత్త రుణాలు ఇవ్వడం వేగంగా జరుగుతుండడం విశేషంగా చెప్పవచ్చు.

**- డిసిసిబి దిశా నిర్దేశం చేయాలి -**

రైతులు ఎదుర్కొంటున్న ఎటువంటి పరిస్థితులను సత్వరం పరిష్కరించాలంటే తక్షణమే డిసిసిబి పాలక మండలి జిల్లాలోని కోపరేటివ్ సొసైటీ బ్యాంకులకు ఒక దిశ నిర్దేశం చేయాలని రైతులు రైతు సంఘాలు కోరుతున్నాయి. రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతున్న సందర్భంలో వ్యవసాయ రుణ ప్రణాళిక అమలు ఇప్పటికే చాలా ఆలస్యమైంది అనే అభిప్రాయాలు ఉన్నాయి. ఖరీఫ్ పంటల సీజన్ సగం అయిపోవస్తున్నప్పటికి రైతులకు అత్యవసరమైనటువంటి ఈ పరిస్థితుల్లో రుణాలు ఇప్పటికే అందాల్సి ఉంది. ఇప్పటికైనా రుణమాఫీ ప్రక్రియ పూర్తయిన రైతులకు వెంటనే క్లియరెన్స్ ఇచ్చి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులను జిల్లాలోని కోపరేటివ్ సొసైటీ బ్యాంకుల అధికారులు వెంటనే అమలు చేయాల్సి ఉంది. డిసిసిబి పాలక మండలి అత్యవసరంగా సమావేశమై కీలకమైన ఈ సమయంలో బ్యాంకులకు దిశానిర్దేశం చేయడం ద్వారా రైతాంగానికి వెంటనే కొత్త రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అదే సందర్భంలో రుణమాఫీపై క్లియరెన్స్ ఇచ్చేందుకు కమర్షియల్ బ్యాంకుల కంటే అదనంగా రైతుల నుంచి ఆధారాలు కావాలని అడుగుతున్న బ్యాంకుల విషయంలో కూడా సరైన సూచన డిసిసిబి నుంచి చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ అంశంపై వివరణ అడిగేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా డిసిసిబి సీఈవో ఫోన్లో అందుబాటులో లేరు.

## నిందితులకు శిక్షల శాతాన్ని పెంచాలి

**పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**

**క్రైమ్ ఖమ్మం ఆగష్టు 10, ప్రభాతవార్త :**



నేరస్తులకు కోర్టు కేసుల్లో శిక్షలు పడేవిధంగా శిక్షల శాతాన్ని పెంచాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సూచించారు. శనివారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేరస్తులను కట్టడి చేయాలంటే సరైన సాక్ష్యాదారాలు వాగ్మూలాలు సేకరించి సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించాలన్నారు. పక్కా ప్రణాళికతో కోర్టు విధులకు సంబంధించి నిందుతులను, బాధితులను సరైన సమయానికి హాజరు పర్చడంలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కోర్టు కానిస్టేబుళ్లను కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. శిక్షణా సమావేశంలో సిసిఆర్‌బిఐ సిఐ ఆర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-లోన్ యాప్‌తో తస్మాత్ జాగ్రత్త**
**-వాట్సాఫ్ డీపీలో పోలీసు యూనిఫాంతో ఫోన్‌చేసి బెదిరిస్తే వెంటనే 100కు డయల్ చేయాలి**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రతమతనంగా ఉండాలని బూర్గంపహాడ్ ఎస్సై ఈ.రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త ద్వారా ప్రజలకు పలు సూచనలు,సలహాలు చేశారు. ఉచితంగా ఫలనా లింక్‌లను క్లిక్ చేస్తే లోన్ ఇస్తామని, యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే లోన్ మంజూరు అవుతుందని, మెసేజ్‌లు వస్తే వాటి పట్ల అప్రమత్తండాలని అన్నారు. బ్యాంకుల పేరుతో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని కోరారు. అదేవిధంగా వాట్సాప్ డీపీలో పోలీసు యూనిఫాంతో ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే డయల్ 100కు డయల్ చేయాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వస్తే స్పందించవద్దని అన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుండడంతో సైబర్ నేరగాళ్లకు వరంగా మారిందన్నారు. తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు ఇస్తామని మనుషుల బలహీనతను పెట్టుబడిగా చేసుకుని మోసం చేసే అవకాశాలు ఉన్నాయని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనేటప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించి మోసాలకు బెదిరింపులకు పాల్పడే అవకాశాలుంటాయని, అటువంటివి వచ్చినప్పుడు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతీది ఆన్‌లైన్‌లో లావాదేవీలను జరుగుతుం డడం సైబర్ నేరగాళ్ళకు వరంగా మారిందని, వాటిపట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామని చెప్పే పెట్టుబడి మోసం, తెలిసిన వారిగా బురిడి కొట్టించి సమా చారం తస్కరించే ఐటెండిడి థెఫ్ట్, ఆన్‌లైన్‌లో వస్తువులు అమ్ముతామని మోసం చేసే ఓఎల్ ఎక్స్ ఫ్రాడ్, రుణాలు ఇప్పిస్తామని చెబుతూ సర్వీస్ రుసుము వసూలు చేసే ప్రతి ఫ్రాడ్, తెలిసిన వ్యక్తిగా బురిడి కొట్టించి డబ్బులు అడిగే ఫ్రాడ్ వంటివి ఇప్పుడు ఎక్కువగా జరుగుతు న్నాయని, వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల భారిన పడి బాధితు లకు సాయం చేసేందుకు పూర్తిస్థాయిలో పని చేసేలా 1930 హెల్ప్ లైన్ నెంబర్ తెలంగాణ పోలీసు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## నేరాలు-దారుణాలు

## నిషేధిత గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు

**-వివరాలు వెల్లడించిన సీఐ రహిమున్నీసాభేగం**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని ఉదయం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రహిమున్నీసాభేగం ఆధ్వర్యంలో వాహనతనిఖీలు నిర్వహించగా అనుమానస్పదంగా మూడు మోటర్ సైకిళ్ళపై ఐదురుగు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా నిషేధిత గంజాయిని గుర్తించడం జరిగిందని అన్నారు. వెంటనే గంజాయి రవాణా చేస్తున్న వారిని, మూడు మోటార్ సైకిళ్ళను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పూర్వ గంజాయి రవాణా కేసులోని వ్యక్తితో పాటు ఆరుగురిని మేజిస్ట్రేట్ భద్రాచలం ఎదుట హాజరు పరచడం జరిగిందని అన్నారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు, హెడ్ కానిస్టేబుల్ ఎస్.డీ.అలీమ్, కానిస్టేబుల్స్ వీ.వీరబాబు, కోటబాబు, అమరం నాగేశ్వరరావు, లలిత, మనోహర్, రాకేష్, సుజాత, నీలవేణి పాల్గొన్నారు.



## ముప్వా పద్మావతి మృతి పట్ల నామ సంతాపం

**కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
ప్రముఖ సాహితివేత్త, విద్యావేత్త, జాషువ సాహిత్య వేదిక అధ్యక్షుడు ముప్వా శ్రీనివాసరావు మాతృమూర్తి ముప్వా పద్మావతి మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పద్మావతి మృతి విషయం తెలుసుకొని ముప్వా శ్రీనివాసరావును ఫోన్‌లో పరామర్శించి నామ తన సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో ధైర్యం ఓర్పు ఇవ్వాలని ఆకాంక్షించారు.

## జాలిముడి ప్రాజెక్టులో మృతదేహం వెలికితీత

**మధిరరూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని జాలిముడి ప్రాజెక్టు వద్ద ఏటిలో తేలి ఆడుతున్న మృతదేహాన్ని శనివారం కొంతమంది రైతులు గుర్తించి మధిర రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో బ్లూకోట్ కానిస్టేబుల్ కోట ధర్మా, ఆర్కే రెస్క్యూటీం దోర్నాల రామకృష్ణలు 20అడుగుల లోతులోకి దిగి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు వైరా మండలం లింగన్నపాలెం గ్రామానికి చెందిన బోళ్ల కృష్ణ(54)గా గుర్తించారు. కృష్ణ గత మూడురోజులుగా కన్పించకపోవడంతో బంధువులు వెతుకులాట ప్రారంభించగా జాలిముడి ప్రాజెక్టు వద్దకు వచ్చి చూడగా కృష్ణదే మృతదేహమని నిర్ధారించుకున్నారు. 20అడుగుల లోతులో దిగి మృతదేహాన్ని బయటకు వెలికితీసిన కోట ధర్మా, రామకృష్ణను గ్రామస్థులు అభినందించారు.

## మున్సిపల్ కార్మికురాలు ఓదెమ్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

**- తక్షణ పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం**
**- కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం**
**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**
అవగాహన లోపంతో దోమలమందు తాగి మృత్యువాత పడిన మున్సిపల్ పారిశుద్య కార్మికురాలు బత్తుల ఓదెమ్మ (50) కుటుంబాన్ని అన్ని విదాలుగా ఆదుకుంటామని, ఇలాంటి సంఘటనలు జరగకుండా మున్సిపల్ శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. హైదరాబాద్‌లో ఉననన ఎమ్మెల్యే కూనంనేని, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఓదెమ్మ మృతివార్త తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. ఓదెమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... మహిళా కార్మికురాలు మృతి చెందడం బాధాకరమని, ఆమె కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణ సహాయంగా మున్సిపల్ నిధుల నుంచి రూ.3 లక్షల పరిహారంతో పాటు కర్మకాండలు రూ.10 వేలు వెంటనే అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు ఇప్పటికే సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఓదెమ్మ కుటుంబానికి అదనపు ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి మంజూరు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇచేనచలా ఒప్పిస్తానన్ని తెలిపారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని, కార్మికులకు విధి నిర్వహణలో కావాల్సిన తాగునీరు, రక్షణ పరికరాలు సమకూర్చాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సీపీఐ మున్సిపల్ పక్ష కౌన్సిలర్లు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు మృతదేహాన్ని ఓదెమ్మ స్వగృహం త్రీ ఇంక్లైన్ ఏరియాకు తరలించారు. కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ధర్మారావు, యూనస్‌ఫ్, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారీ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, రత్నకుమారి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షమీంలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ ప్రదేశంలో సుమారు 50 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గుర్తు తెలియని వృద్ధుడు మరణించాడు. హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీటౌన్ ఎస్సై పురుషోత్తం గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని మార్చురీ రూంలో ఉంచారు. ఎవరైనా గుర్తు పడితే 8712682027, 8712682026 నంబర్లకు తెలియజేయాలని చెప్పారు.

## నా భర్తను నాకు అప్పగించండి

**పెళ్లయిన 6నెలలకి ఎడబాటు**
**అదనపు కట్నంకోసం బెదిరింపులు**

**ఖమ్మం, ఆగస్టు 10, ప్రభాతవార్త:**




పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని 6నెలలకి పరారీలో ఉంటూ అదనపుకట్నం కోసం ఫోన్లో వేదిస్తున్న నా భర్తను నాకు అప్పగించమని ఓ మహిళ తన ఆవేదనను విలేకరుల ముందు వెల్లబుచ్చింది. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడుతూ మాది కరీంనగర్ జిల్లా మానుకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన వూదరి నాగేశ్వరరావు కూతురును నన్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం,జడలచింత గ్రామానికి చెందిన కళ్ళెం నరసింహారావు కుమారుడు కళ్లెం సునీల్‌తో డిసెంబర్ 8, 2023న కుల పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. పెళ్లయిన నెల రోజుల నుండి అదనపు కట్నం కోసం వేదింపులు చేస్తున్నాడని, 6నెలలకే బయటకు వెళ్లిపోయి ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించింది. పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలింగ్ పేరుతో తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విలేకరుల సమావేశంలో తల్లి పూదరి రమ, మేనమామ గాలి రాము, మేనత్త గాలి రేవతి, పెదనాన్న కోసూరి వీరబాబు, అన్నయ్య మరీదు గోపి పాల్గొన్నారు.

## వయనాడ్ వరద బాధితుల సహాయ నిధికి సిపిఎం ఖానాపురం హావేలి కమిటి విరాళాలు సేకరణ

**కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**



కేరళలోని వయనాడ్‌లో జరిగిన వరద భీభత్సానికి బలైన బాధితుల సహాయ నిధికి విరాళాలు సేకరించాలని సిపియం పార్టీ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా ఖానాపురం హావేలి సిపియం పార్టీ కమిటి ఆద్వర్యంలో ప్రజల నుండి విరాళాలు సేకరణ చేసి శనివారం సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రూ.26,100/-లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంలో సర్వసం కోల్పోయిన వరద బాధితుల సహాయ నిధికి ఖానాపురం హావేలి కమిటి విరాళం వసూలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం హావేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, సిపియం జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పిన్నింటి రమ్య, హవేలి మండల నాయకులు కత్తుల అమరావతి, మురారి, నల్లమల సత్యనారాయణ, జట్ల ఆనందరావు, మాచర్ల గోపాల్ పాల్గొన్నారు.




# రోటరీ సేవలు అభినందనీయం

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం సేవలు అభినందనీయమని తాజా మాజీ అధ్యక్షుడు రొటేరియన్ బూసిరెడ్డి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు జరిగాయని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్‌నందు గల అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు రోటరీ క్లబ్ రివర్సైడ్ భద్రాచలం 4వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రోటరీ క్లబ్‌లు చేస్తున్న ప్రస్తుత సేవలతో పాటుగా ఈ గిరిజన ప్రాంతంలో చిన్న చెక్‌డ్యామ్స్, చెరువుల మరమ్మత్తులు, విద్యా, వైద్యంపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో తమ వంతు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని, కంపెనీలతో మాట్లాడి వారి



సీఎస్ఆర్ నిధుల ద్వారా కూడా ఆర్థిక సహాయం అందించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. అనంతరం రోటరీ క్లబ్ 3150 రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ .. రోటరీ క్లబ్‌లు నిరుపేద ప్రజలకు సేవలందించాలని, విద్యార్థుల చదువుకు సహాయ, సహకారాలు అందించాలని, హెల్త్ క్యాంపుల ద్వారా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ నెల 31న, సెప్టెంబర్ 01వ తేదీన రెండు రోజులు రోటరీ రివర్సైడ్ వారి సహకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో నిర్వహిస్తామని, ఆ తరువాత ఏజెన్సీ ప్రాంతం మొత్తం విస్తరిస్తామని, ఇంట్లోని ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తామని, ప్రతి నెల నిర్వహించే ఈ ఉచిత వైద్యపరీక్షలను ప్రతి నెల ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకో వాల్సిందిగా డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం భద్రాచలం అధ్యక్షుడిగా ఎన్నికైన డా.మడిపెద్ది రమేష్‌బాబు, కార్యదర్శి గంజి సంపత్, ట్రెజరర్ ధనకొండ రాఘవయ్యల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ డీ.సాంబశివరావు, అసిస్టెంట్ గవర్నర్ పీ.భూషన్‌రావు, డా.దేవరాజ్, డా.విజయరావు, డా.రమేష్, పుర ప్రముఖులు, నూతన కార్యవర్గ సభ్యులు, మంగళగిరి హనుమంతరావు, ఐతం రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



యూటీఎఫ్ స్వర్ణోత్సవాలలో భాగంగా స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం భద్రాచలంలో యూటీఎఫ్ నాయకుడు పీ.లక్ష్మీనారాయణ యూటీఎఫ్ ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. యూటీఎఫ్ ఆవిర్భావం నుంచి నేటి వరకు చేసిన పోరాటాలు, సహాయాల గురించి వివరించారు. అకస్మాత్తుగా జరిగే అనుకోని ప్రమాదాల వలన చనిపోయిన సభ్యుల కుటుంబానికి రూ.6లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, నిరంతరం ఉపాధ్యాయ సమస్యల మీద పోరాటాలు చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించే గొంతుగా నిలిచి ఉపాధ్యాయుల హృదయాలలో ఒక పోరాట సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి, నాగేటి నారాయణ పోరాట స్ఫూర్తితో జంగయ్య, చావ రవిల నాయకత్వంలో ఈ సంఘం ఏర్పడి, నేటి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జీ.స్వర్ణజ్యోతి, ఎస్.శైలజ, ఎస్.విజయ్‌కుమార్ ప్రాంతీయ కన్వీనర్ టీ.వీ.ఎస్.ప్రసాద్, బూర్గంపహాడ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సత్యనారాయణ, రమేష్, మహిళా నాయకురాలు జీ.సునీత, ఎం.ఎల్.ప్రసన్న, అనసూయ, భద్రాచలం ఉపాధ్యక్షుడు ఎస్.ఆపాలత, రూపా, వినయ్, పీ.విజయబాబు, కొమరం శ్రీనివాస్, భద్రాచలం ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ సీ.హెచ్. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌కు అభినందనలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో రూ.2కోట్లతో గిరిజనుల సౌకర్యార్థం ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు, అదేవిధంగా దుమ్ముగూడెం మండల కేంద్రంలో రూ.2కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మించడం పట్ల ఆదివాసీ సేన జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌కు అభినందనలు తెలిపారు. శనివారం భద్రాచలం పట్టణంలో ఆదివాసీ సంఘాలు, ఆదివాసీ సేన జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ఆ కమిటీ జిల్లా కన్వీనర్ వజ్జా సురేష్, జిల్లా నాయకుడు శెట్టిపల్లి శ్రీను, చింత అరుణ, కోర్స నగేష్, రాజేశ్వరి, నాగరాజులు మాట్లాడుతూ .. ఆదివాసీ తెగల అంతర్జాతీయ దినోత్సవంను పురస్కరించుకుని బాల్యవివాహాల ద్వారా ఎదుగుదల పైన చూపే ప్రభావంతో పాటు, ఆదివాసీలలో స్వతహాగా వచ్చే క్రీడానైపుణ్యాల పట్ల, ఆదివాసీలకు ప్రస్తుత సమాజం మధ్య ఉన్న అంతరాలతో పాటు, ఉన్నత చదువుల ద్వారా, ఉన్నత స్థానాలను అధిరోహించి, సమాజానికి గర్వకారణంగా ఆదివాసీ సమాజం యువత ముందుకు వెళ్లడానికి దిశా నిర్దేశంతో చేయడంతో పాటు, అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. త్వరలో ఆదివాసీ సంఘాలతో, ప్రజాప్రతినిధులతో పౌర సన్మానం నిర్వహించినట్లు తెలియజేశారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం నల్గొండ జిల్లా మిర్యాల గూడకు చెందిన కే.సత్యనారాయణ, సూర్యకుమారి దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింప జేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంజా ధర్మ నివాసం నందు మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. హర్‌ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ఆగస్టు 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను ఆంక్షలు విధించకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు, వరదల కారణంగా పట్టణంలోని చివరి ప్రాంతాలు ముంపుకు గురయ్యాని, అట్టి వారికి ప్రభుత్వం రూ.10వేల నష్టపరిహారం తక్షణమే అందించి, డబుల్‌బెడ్‌రూంలను కేటాయించాలన్నారు. భద్రాచలం అభివృద్ధికి పక్కనే ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ త్రిపాదరావు, ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు పీ.సీ.కేశవ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, మండల ఉపాధ్యక్షుడు సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు ముత్యాల చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు గద్దం శ్రీహరి, అల్లాడి వెంకట సుబ్బారావు, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, దొంతు నాగమణి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

సారపాక, ప్రభాతవార్త : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) బూర్గంపహాడ్ ఆశాల ముఖ్యుల సమావేశం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఆశా వర్కర్‌లకు రూ.18వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందని, ఇచ్చిన హామీని అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఆశా వర్కర్‌ల సబ్ సెంటర్ డ్యూటీలు రద్దు చేయాలని, ఆశా వర్కర్‌ల చేత పారిపోషకాలు లేని పనులు చేయిస్తూ పనిభారాన్ని పెంచుతున్నారని వాపోయారు. ఆశా వర్కర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల మొదటి వారంలోనే జీతాలు వేయాలని, ఈఎస్ఐ పీఎఫ్ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మె కాలం హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ జిల్లా నాయకులు అనసూర్య, ఆశా వర్కర్‌లు తార, నాగమణి, ఎస్.నాగమణి, విజయ, తిరుపతమ్మ, కారం పద్మ ఉన్నారు.

## విధేయతకే పట్టం కట్టండి

**-జెండా మోసిన కార్యకర్తకు చేయూత ఇవ్వండి**

**-మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బరిలో హరీష్‌యాదవ్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



విధేయతకు పట్టం కట్టండి జెండా మోసిన కార్యకర్తకు చేయూత ఇవ్వండి అంటూ హరీష్‌యాదవ్ తన ప్రచారాన్ని ముమ్మురం చేశారు. కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్న నిమ్మల హరీష్‌యాదవ్ శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో అనుచరులతో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ .. మండలంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానికుడిగా నిత్యం అందుబాటులో ఉంటానని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను పేద, బడుగు, బలహీన వర్గాల వారికి చేరేలా ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానంగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అత్యధికంగా యువతతో సభ్యత్వ నమోదు చేయించి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అత్యధిక సభ్యత్వం నమోదు లక్ష్యంగా పనిచేస్తానని, పార్టీ కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా వదలలేదని, పార్టీ విధేయుడుగానే ఉన్నానని, ఇప్పుడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పోటీ చేసే అవకాశం వచ్చినందుకు తనకు మద్దతు ఇవ్వాలని, ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. యువజన పార్టీ మండల అధ్యక్షుడిగా గెలిపించండి .. మీ సేవకుడిగా సేవ చేస్తానని అన్నారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన రోటరీ జిల్లా గవర్నర్ శరత్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రోటరీ క్లబ్ భద్రాచలం జిల్లా గవర్నర్ శనివారం హీల్ ఎడ్యుకేషన్ సొసైటీలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం రాఘవ నిలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రోటరీ క్లబ్ భద్రాచలంలోని గ్రామీణ ఆవాసాల్లో గత 37 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను కొనియాడారు. భద్రాచలం క్లబ్‌కు జిల్లా నుంచి నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. ప్రెసిడెంట్ దార బాలాజీ, సెక్రటరి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్‌లు మహాలక్ష్మి, పలివెల రవికుమార్, రఫి, వీరయ్య, మునికేశవరావు, సుధాకర్‌రెడ్డి, గుప్త, యశోద రాంబాబు, మధు, జకరయ్య, అజయ్‌కుమార్, నాగేశ్వరరావు, వసంతరావు, వైస్ ప్రెసిడెంట్ అజీమ్, సభ్యులు చలపతి, పాషా, శేషుకుమార్, రామకృష్ణ, బాలు మహేంద్ర, ప్రసన్న, నరసింహారావు, రాజశేఖర్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పోరాడుతున్న యూటీఎఫ్

*మధిరరూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:*
రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగ, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం యూటీఎఫ్ అని ఆసంఘం జిల్లా కార్యదర్శి షేక్.నాగూర్‌వలీ పేర్కొన్నారు. శనివారం టీఎస్‌యూటీఎఫ్ మధిర యూనిట్ ఆధ్వర్యంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాన్ని ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ ఆర్.లక్ష్మణ్‌రావు ఎగురవేశారు. అనంతరం ఏ.వినోదరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగూర్‌వలీ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్లు, కేడర్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులందరికీ ప్రాతినిధ్యం వహిస్తూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా హక్కులు,



బాధ్యతలు ఉద్యమనేత్రాలుగా భావిస్తూ నిరంతరం విద్యారంగ అభివృద్ధి కోసం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ పనిచేస్తుందన్నారు. ఉద్యమ లక్ష్యాలను, ఉద్యమ నాయకులు చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి, వీఎల్.నర్సింహారావు, నాగటి నారాయణ ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సంఘ అభివృద్ధిలో, విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు వీరయ్య, షేక్.ఇబ్రహీం, బి.చెన్నయ్య, ఎం.కళావతి, కాజా సునీత, టి.స్వాతి, ధనిశెట్టి భాస్కర్‌రావు, లాల్‌మహ్మద్, కూరపాటి రమేష్, ఎం.రాజు, సాధు సమాధానం, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, వి.సాంబయ్య, జె.లక్ష్మణ్, రామచంద్రరావు, పిడి చిన్ని, పిడి చైతన్య, గుర్రం శ్రీనివాసరావు, పర్వతం నాగేశ్వరరావు, శాంసన్, గురుకులం రాష్ట్ర ప్రధాన బాధ్యులు స్వర్గం శ్రీనివాసరావు, ఆదాం, వేల్పుల సాంబయ్య, జర్పుల లక్ష్మణ్, అన్సారీ పాల్గొన్నారు.




# కస్తూర్బా విద్యార్థినికి హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ చేయూత

*ముదిగొండ ఆగస్టు 10, ప్రభాతవార్త :*



ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చల్లగొండ అభినయ అనే విద్యార్థిని కరాటే జాతీయ పోటీలకు ఎంపిక అయ్యి నేపాల్ వెళ్ళాల్సి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో విద్యార్థిని తల్లీ తండ్రులు ఈ విషయాన్ని హెల్పింగ్ హ్యాండ్స్ పౌండేషన్ సభ్యులకు తెలపడంతో వెంటనే స్పందించిన యువత సోషల్‌మీడియా, వాట్సప్‌ల ద్వారా మొత్తం వచ్చిన 30,000 రూపాయలను అందచేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర మాట్లాడుతూ సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సోషల్‌మీడియా ద్వారా పోస్టును చూసి సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్తులోనూ లక్ష్మీపురం కస్తూర్బా పాఠశాలలో చదువుకుంటూ ఆర్థిక ఇబ్బందులతో ఉండే విద్యార్థినులకు అన్ని రకాలుగా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

*మధిరరూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:*



విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని టౌన్ ఎస్ఐ సంధ్య, ఎంఈవో వై.ప్రభాకర్ సూచించారు. శనివారం స్థానిక రెడ్డిగార్డెన్స్‌లో శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన ప్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు మంచి ప్రవర్తనతో విద్యను కొనసాగించాలని, ఈ పోటీ ప్రపంచంలో తమ గమ్యాన్ని చేరుకోవాలంటే కష్టంతో కాకుండా ఇష్టంగా చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్‌కుమార్‌నెహ్రూ, డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, డిగ్రీ కాలేజీ ఏవో సాంబ, వైస్‌ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి

*మధిరరూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:*
జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలను శనివారం మధిరలో నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆళ్ల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ల కృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్ కోసం నిరంతరం పోరాడి సాధించిన మహానేత ఆదర్శప్రాయుడు జస్టిస్ పుంజాల శివశంకర్ అని కొనియాడారు. అమృత్‌సర్ నుంచి బీఏ పట్టాను, ఉస్మానియా విద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టాను పొందారని, 1974-75మధ్యకాలంలో హైకోర్టు న్యాయవాదిగా పనిచేశారన్నారు. 1980లో సికింద్రాబాద్ నియోజకవర్గం గెలుపొంది ఇందిరాగాంధీ మంత్రివర్గంలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని పేర్కొన్నారు. మున్నూరు కాపుసంఘం నాయకులు నీలం వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, దేవిశెట్టి కృష్ణ, మందడపు మధు, ఆది వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరరావు, చెన్నం స్వామి, తోట వెంకటేశ్వర్లు, ఆళ్ల శ్రీనివాసరావు, రంగయ్య, మణికంఠ, లంకెమళ్ల నాగేశ్వరరావు, మురళీ, నాగేశ్వరరావు, బియ్యవరపు రామకృష్ణ పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగు దారుల సబ్సిడి వెంటనే విడుదల చేయాలి

**పామాయిల్ రైతు సంఘం నాయకులు తుంబూరు మహేశ్వర్‌రెడ్డి**

**పామాయిల్ కనీస మదద్దతు ధర రూ. 20కాదు రూ. వేలు నిర్ణయం చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

*బోనకల్లు, ఆగస్టు 10, ప్రభాతవార్త :*



ఆయిల్ ఫామ్ సాగు దారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ వెంటనే అందించాలని ఫామాయిల్‌కి ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయం చేయాలని పామాయిల్ రైతు సంఘం నాయకులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబులు శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం బృందం బోనకల్ మండలంలో శనివారం పామాయిల్ తోటలను పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అధ్యయనం చేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పామాయిల్ రైతు సంఘం నాయకులు తుంబూరు మహేశ్వర్‌రెడ్డి, కొక్కిరపాటి పుల్లయ్య మాట్లాడుతూ.... ఆయిల్‌ఫామ్‌కు కనీస మద్దుతు ధర లేకపోవడంతో రైతులు హెచ్చు తగ్గు ధరలతో పామాయిల్ సాగు చేసి రైతులు నష్టపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి బాధ్యతతో పామాయిల్ టన్ను ధర రూ. 20వేలు నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా పామాయిల్ తోటల్లో అంతర పంట సాగు సబ్సిడీ రైతులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, రైతులు పారుపల్లి పూర్ణచంద్రరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి వారకళ్యాణం

*చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :*
చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని చూసేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరై కన్నులార వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు ఎడ్ల మోహన్‌రెడ్డి-వెంకట విజయలక్ష్మీ అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తన భర్తకు ఏమైనా జరిగితే ఎమ్మెల్యే శ్రీహరిదే బాధ్యత

**- మాజీసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి**

*చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :*
నియోజకవర్గ ఎమ్మెల్యే కడియంశ్రీహరి కొండా దంపతులను శ్రీపతిపల్లిలోని గ్రామంలో మొక్కులు తీర్చుకునేందుకు రావద్దని చేసిన ఆరోపణలపై స్థానిక మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి ఆమె భర్త మనోజ్‌రెడ్డి ఎమ్మెల్యే శనివారం గ్రామానికి రాగా అడిగేందుకు వెళ్లడంతో పోలీసులు అడ్డుకున్న సంఘటనపట్ల ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సంఘటనకు సంబంధించి మాజీసర్పంచ్ ప్రత్యూషారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండా దంపతులు చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామ దేవతకు కొన్నిరోజుల క్రితం మొక్కుకొని కొండా సినిమాను తీశారని, ఆ సినిమా హిట్ కావడం వల్ల వారు రూ.7లక్షల విలువగల హారంతో అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు ఈనెల 9న గ్రామానికి వచ్చి మొక్కులు చెల్లిస్తామని స్థానిక గ్రామ మాజీసర్పంచ్ ప్రత్యూషారెడ్డి ఆమెభర్త మనోజ్‌రెడ్డికి తెలుపడం జరిగిందన్నారు. మూడునాలుగు రోజులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొండా దంపతులు రావద్దన్నారని మనోజ్‌రెడ్డి సోషల్‌మీడియా ద్వారా గ్రామ ప్రజలకు తెలియచేశారని, దీంతో గ్రామ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తాయి. ఈవిషయమై గ్రామంలో ఒక కొలిక్కి రాకపోవడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం గ్రామానికి రావడంతో విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి, తన భర్త మనోజ్‌రెడ్డిలు కొండాదంపతులను ఎందుకు రావద్దన్నారని అడిగేందుకు గాను దుర్గమ్మ గుడివద్దకు వెళ్లి రోడ్డుపై మనోజ్‌రెడ్డి కూర్చోగా ఎస్ఐ నవీన్‌కుమార్ సిబ్బందితో కలిసి అతడిని స్టేషన్‌కు తరలించారు. అనంతరం మనోజ్‌రెడ్డి భార్య ప్రత్యూషరెడ్డి మాట్లాడుతూ గ్రామంకోసం గ్రామ అభివృద్ధికోసం మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్న వారిని అడ్డుకున్న విషయం అడగాడానికి వెళ్లిన మనోజ్‌రెడ్డిని అక్రమంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన భర్తపై కేసులు పెడుతున్నాడని ఆరోపించారు. మనోజ్‌రెడ్డికి ఏమైనా అయితే ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధ్యత వహించాలని ప్రత్యూషారెడ్డి అన్నారు.

## ఓదెమ్మ కుటుంబానికి సీపీఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుంది

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

*కొత్తగూడెం, ఆగష్టు 10 - ప్రభాతవార్త:*

ఓదెమ్మ కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని, పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తమ కృషి కొనసాగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే సాబీర్‌పాషా అన్నారు.



అవగాహన లోపంతో బత్తుల ఓదెమ్మ అనే మున్సిపల్ కార్మికు రాలు మృతి చెందడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓదెమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. కార్మికులు ఏ కష్టం వచ్చినా సీపీఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మృఇవార్త తెలుసుకున్న వెంటనే మున్సిపల్ శాఖ నిధుల నుంచి పరిహారం చెల్లించాలని ఆదేశం చారని, వారికి ప్రభుత్వం నుంచి అదనపు పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు. విధుల్లో ఉన్న కార్మికు లను మున్సిపల్ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని విజ్ఞప్తిచేశారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నాయకులు

*రుద్రంపూర్, ఆగష్టు 10 - ప్రభాతవార్త:*

రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో సింగరేణి సంస్థ సీఎండీ బలరాం సింగరేణిలోని 11 ఏరియాలోని కిందిస్థాయి నుంచి డైరెక్టర్స్ వరకు వీడియో




కాన్ఫరెన్స్ నిర్వహించారు. సేఫ్టీ అవగాహన సదస్సులో వారు అన్ని ఏరియాల వారితో మాట్లాడం జరిగింది. ఏరియా జీఎం శాలెంరాజు ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియాలో నిర్వహించిన సేఫ్టీ అవగాహన సదస్సులో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌తో పాటు ఏరియా మైన్స్, జీకే ఓసీపీ, సత్తుపల్లిలోని జేవీఆర్‌వోసీపీ, కిష్టారం ఓసీపీ, డిపార్ట్‌మెంట్స్ వర్క్‌షాప్, ఆర్‌సీహెచ్‌పీ, సత్తుపల్లి సీఎస్‌పీ నుంచి పిట్ కార్యదర్శులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, పిట్ కమిటీ మెంబర్లు, మైన్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## విజయవంతంగా బస్‌పాస్ మేళా..

*చంద్రుగొండ, ఆగష్టు 10 - ప్రభాతవార్త:*

మండల కేంద్రం చంద్రుగొండలో కొత్తగూడెం ఆర్టసీ డిపో ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్‌పాస్ మేళా విజయవంతమైంది. అర్హులైన మొత్తం 40 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు ఇచ్చారు. పాస్‌పై 50 శాతం రాయితీపై దివ్యాంగులు ప్రయాణించవచ్చని ఆర్టీసీ అధికారులు ఇసనపల్లి శామ్యూల్, నరేందర్ తెలిపారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి..

### - జిల్లా ప్రధానన్యాయమూర్తి పాటిల్ వసంత్

*కొత్తగూడెం లీగల్, ఆగష్టు 10 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం సాధన గ్రౌండ్‌లో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ... రోజువారి వృత్తిలో భాగంగా మానసికంగా వృత్తిపరంగా ఒత్తిడికి గురవుతారు. అలాంటి సమయంలో ఈ క్రీడలు పోటీలు మానసిక ఉల్లాసంతో పాటు మానసికంగా దృఢత్వాన్ని ఇస్తాయని అన్నారు. అనంతరం న్యాయమూర్తులు న్యాయవాదులు మూడు జట్లుగా విభజించి పోటీలను నిర్వహించగా ఆ పోటీలను జిల్లా ప్రరధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తిలకించారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు క్రికెట్ పోటీలు కొనసాగగా న్యాయమూర్తులు, న్యాయవాదులు ఉల్లాసంగా క్రీడాస్ఫూర్తితో క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, కే.సాయిశ్రీ, శివనాయక్, బార్ అద్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, ఎంఎస్‌ఆర్ రవిచంద్ర, సాధిక్‌పాషా, దూదిపాల రవికుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రతిభ పాల్గొన్నారు.

## దివంగత రేంజర్ శ్రీనివాసరావు స్మృతివనంలో ఈ నెల 13న వనమహోత్సవం

### : రేంజర్ ఎల్లయ్య

*చంద్రుగొండ, ఆగష్టు 10 - ప్రభాతవార్త:*

దివంగత చంద్రుగొండ రేంజర్ చలమల శ్రీనివాసరావు జ్ఞాపకార్థం కనకగిరి అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన స్మృతివనంలో ఈ నెల 13న, వనమహోత్సవం నిర్వహించనున్నట్లు రేంజర్ ఎల్లయ్య తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, భద్రాద్రి కొత్తగూడెం ఐదు జిల్లాలకు చెందిన అటవీ అధికారులు పాల్గొంటారని అన్నారు. బీట్ ఆఫీసర్ల నుంచి సీసీఎఫ్ స్థాయి అధికారుల



వరకు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. శ్రీనివాసరావు జ్ఞాపకార్థం నిర్మించనున్న స్మృతివనం నామకరణం జరుగుతుందన్నారు. మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

## బహిరంగసభకు భారీగా తరలిరండి

### - ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*జూలూరుపాడు, ఆగష్టు 10 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరయ్యారు. వైరాలో జరిగే సభకు ముఖ్యమంత్రి విచ్చేయుచున్న సందర్భంగా జూలూరుపాడు మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరుకావాలని సూచించారు. గ్రామాల వారీగా మాజీ సర్పంచ్‌లను ముఖ్య నాయకులకు సభకు తరలించే విదంగా బాధ్యతలు అప్పజెప్పారు. ఏదేమైనా మండల వ్యాప్తంగా పదివేలకు తగ్గకుండా జన సమీకరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, బొర్ర రాజశేఖర్, లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరు మధుసూధన్‌రావు, నున్న రంగారావు, చీమలపాటి బిక్షం, కొదుమూరి కోటేశ్వరరావు, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, వేలునపల నరసింహారావులు పాల్గొన్నారు.






## పోరాటాల ద్వారానే మహిళా హక్కుల రక్షణ

### - ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు

*కొత్తగూడెం టౌన్, ఆగష్టు 10 - ప్రభాతవార్త:*

మహిళల రక్షణ కోసం వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మహిళా సంఘంగా ముందుకు సాగుతూ సమానత్వం స్త్రీ విముక్తి సాధన కోసం ఐక్య పోరాటాలు చేస్తూ



మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిలా సంఘం రాష్ట్ర నాల్గవ మహాసభలు జిల్లాలోని కొత్తగూడెం పట్టణంలో అక్టోబర్ 21, 22, 23 తేదీల్లో నిర్వహించబోతున్నట్లు ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టీ.జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ ప్రకటించారు. ఈ మహాసభల జయప్రదం కోసం మేధావులు అభ్యుదయవాదులు, మహిళా సంఘాల నాయకురాలు, శ్రామికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. యూటీఎఫ్ భవన్‌లో నేడు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. మహిళల రక్షణలో ముందున్నామని చెప్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం మహిళల పట్ల వివక్ష చూపెడుతూనే ఉన్నాయని, క్రీడాకారుల పట్ల బీజేపీ మంత్రులు వ్యవహరిస్తున్న తీరు సామాజికంగా మానసికంగా రెండవ తరగతి శ్రేణి కానీ మహిళను గుర్తిస్తూ చాలా బలహీనురాలుగా చేస్తున్నటువంటి ఘనత పాలకవర్గాలకే తగ్గుతుందని అన్నారు. ఈ ఆహ్వాన సంఘం సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల జ్యోతి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, కళావతి, డి.లక్ష్మీ, వాణి, సంధ్య, జయశ్రీ పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధికి కృషి చేయాలిః జీఎం సామ్యూల్ సుధాకర్

*కొత్తగూడెం సింగరేణి, ఆగష్టు10 - ప్రభాతవార్త:*

సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలని జీఎం సామ్యూల్ సుధాకర్ అన్నారు. కారుణ్య నియామకాల్లో భాగంగా వైద్యపరంగా అనర్హతను పొందిన ఉద్యోగుల వారసులు ఆరుగురికి నియామక పత్రాలను సింగరేణి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతు విధుల్లో క్రమశిక్షణతో, రక్షణ సూత్రాలను పాటిసూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాయ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) కె.శ్రీనివాసరావు, గుర్తింపుసంఘం ఏఐటియుసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్వి.రమణమూర్తి, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్‌లు శ్యామ్, కిరణ్, సింధుశ్రీ పాల్గొన్నారు.






# తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది

– మల్కాన్‌గిరి నుంచి పాండురంగాపురం వరకు రైల్వే లైన్‌కు ఆమోదం

– జిల్లా ప్రజల తరపున ప్రధాని మోదీకి ధన్యవాదాలు

– బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

*పాల్వంచ టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం మల్కాన్‌గిరి నుంచి పాండురంగాపురం వరకు 173.63 కిలోమీటర్ల మేర నూతనంగా రైల్వే లైన్ నిర్మించేందుకు రూ.5 వేల కోట్లు ప్రాజెక్టుకు క్యాబినేట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు, జిల్లా తరపున బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రజా ప్రతినిధులు లేనప్పటికీ చిత్తశుద్ధితో నూతనంగా ఈ రైల్వే ఏర్పాటు చేయడంతో జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని, ఇప్పటికే హైదరాబాద్ నుంచి రాజమండ్రి వరకు వయా ఖమ్మం మీదుగా గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి కాగా, కొత్తగూడెం క్రాస్‌రోడ్ నుంచి ఇల్లెందు, మహబూబాబాద్, తొర్రురు మీదుగా వలిగొండ, హైదరాబాద్ వరకు నేషనల్ హైవే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఇప్పటికే జగదల్పూర్ టూ విజయవాడ హైవే పూర్తి అయిందని, భద్రాచలం గోదావరి మీద ఇప్పటికే రెండో వంతెన ప్రారంభమైందని అన్నారు. ప్రసాదం పథకం



కింద అప్పటి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి కిషన్‌రెడ్డి రూ.98 కోట్ల విడుదల చేసి భద్రాచలం రామాలయ అభివృద్ధికి తోడ్పడిందన్నారు. 2016లోనే కేంద్ర ప్రభుత్వం ఎయిర్‌పోర్టు మంజూరు చేసినప్పటికీ ఇప్పటి వరకు అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమి చూపని కారణంగా ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభం కాలేదని, ఎయిర్‌పోర్టు ఈ జిల్లా ప్రజలకు తీరని కలగానే మిగిలిపోయిందని అన్నారు. ఈ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి కూడా రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు తెచ్చింది గాడిదగుడ్డు అని యద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీజేపీ ప్రజల తరపున పోరాటం చేస్తుందని అన్నారు. చింతలచెర్వు శ్రీనివాసరావు, రాపాక రమేష్, భూక్యా రవినాయక్‌లు పాల్గొన్నారు.

## మైసమ్మతల్లి దేవాలయంలో నేటి నుంచి బోనాల పండుగ ఉత్సవాలు

– రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:** పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి ఆలయంలో ఈ నెల 11వ తేదీ ఆదివారం బోనాల ఉత్సవం జరుపుతున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. దేవాలయంలో శనివారం జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం శ్రావణమాసం మొదటి ఆదివారం బోనాల ఉత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్‌కుమార్, గడదాసు వెంకట్, రౌతు మల్లేష్, బర్ల పాపారావు, అగ్నిమండల భాస్కర్, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, వేలువెంటి సుబ్రహ్మణ్యం, కొండపల్లి నాగరాజు, భూపల్లి మధు, కోరుకొండ చంద్రశేఖర్, పెనుగొండ వినయ్‌లు పాల్గొన్నారు.

# నిర్మించకుండానే ప్రారంభోత్సవాలా.?



– కాసాని ఐలయ్య ప్రభుత్వానికి సూటి ప్రశ్న.!

*జూలూరుపాడు, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*

జిల్లాలోని కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న సీతారాంసాగర్ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్లా ప్రారంభోత్సవం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. శనివారం జూలూరుపాడు మండలంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సీతారాం సాగర్ ప్రాజెక్టు పనులను పరిశీలించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారాం సాగర్ ప్రాజెక్టు జిల్లా ప్రజల చిరకాల వాంఛ అటువంటి ప్రాజెక్టు చేయకుండానే చెలగాటమాడుతుందని ఆయన విమర్శించారు. ఈ ప్రాజెక్టు గోదావరి బ్యాక్ వాటర్‌తో నిర్మించాల్సినటువంటి ప్రాజెక్టు కానీ నేడు గోదావరి బ్యాక్ వాటర్ నిర్మించడానికి కావాల్సిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పూర్తి కాలేదని, ఆ ప్రాజెక్టు పూర్తి కాకుండా గోదావరి బ్యాక్ వాటర్ వచ్చే అవకాశం లేదు ఆ ప్రాజెక్టు మధ్యలోనే నిలుపుదల చేశారు. పైగా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు క్రింద భాగంలో సీతారాంసగర్ ప్రాజెక్టు నిర్మిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి సీతారాంసాగర్ లాక్కులు ఏర్పాటు చేసి ఈ జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించి అనంతరం మిగిలిన జరాలు ఇతర ప్రాంతాలకు తీసుకోవాలని ఆయన తెలిపారు. లేకుంటే రైతాంగాన్ని సమీకరించి జరుగుతున్న అన్యాయంపై తిరుగుబాటు చేసి నేటి విడుదలను అడ్డుకుంటామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి వంశీకృష్ణ, అన్నవరపు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు వల్లమల చందర్, బానోత్ మధు, కనక రత్నం, ఈశ్వర్, బిచ్చు, గార్లపాటి వెంకటేశ్వర్లు, శంకర్, పవన్, అభిమిత్ర, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కత్తుల శ్రీనివాస్‌కు డాక్టరేట్



**రుద్రంపూర్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:** చైతన్య డీమ్డ్ టూ బి యూనివర్సిటీలో వాణిజ్య, వ్యాపార నిర్వహణ విభాగంలో కన్స్యూమర్ బిహేవియర్ టూవర్డ్స్ ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్స్ – ఏ స్టడీ ఆఫ్ టూ వీలర్స్ అనేఅంశంపై జిల్లాకు చెందిన శ్రీనివాస్ కత్తుల పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రొఫెసర్ ప్రతాప్ పర్యవేక్షణలో ఆయన ఈ పరిశోన పూర్తి చేశారు. యూనివర్సిటీ కులపతి డాక్టర్ సీహెచ్‌వీ పురుషోత్తంరెడ్డి ప్రత్యేకంగా శ్రీనివాస్ కత్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ సాత్వికరెడ్డి, రీసెర్చ్ డీన్ ఆచార్య క్రిష్టఫర్, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, కంట్రోలర్ ఆఫన ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎం.జగదీశ్వర్, డీన్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆచార్య ప్రతాప్, డీన్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య రాజు, ఇతర అధ్యాపకులు గాదె రాంబాబులు అభినందించారు.

## అంతర్జాతీయ చెస్ రేటింగ్ సాధించిన పాల్వంచ విద్యార్థి రామ్

*పాల్వంచ టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



ఇటీవలే విజయవాడలో జరిగిన అంతర్జాతీయ ఫీడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ సీ కాలనీకి చెందిన స్వేరోస్ రాష్ట్ర అద్యక్షుడు చిలకబత్తిని వీరయ్య, ధనలక్ష్మి (7వ దశ ఏడీఈ)ల చిన్న కుమారుడు చిలకబత్తిని రామ్ నచ్చికేత్ స్థానిక నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. చిన్న తనం నుంచే చెస్ పట్ల ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు రెండేళ్ల నుంచి కోచ్ ఎండీ అన్వర్ వద్ద ట్రైనింగ్ ఇప్పిస్తున్నారు. కొద్దిరోజుల్లోనే రామ్ ముత్యంలా తయారయ్యాడు. అండర్ 11లో ఆరు ఆలిండియా చెస్ టోర్నమెంట్‌లు, మూడు అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లు, అంతర్జాతీయ రాపిడ్ జస్ట్ టోర్నమెంట్ ఒకటి ఆడటం జరిగింది. సీబీఎస్ఈ జోనల్ గేమ్స్‌లో స్కూల్ తరపున అండర్ 11 కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ ఏడాది జూలై 12, 13, 14 తేదీల్లో విజయవాడలో జరిగిన పోటీల్లో 1503 రేటింగ్ సాధించాడు. చిన్నారిని స్వేరో చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, స్వేరో కన్వీనర్ దుర్గయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఎంవీ రెడ్డి, టీచర్లు, పీఈటీలు, కోచ్ అన్వర్‌లు అభినందించారు.

## సేవాలాల్ సేన యువసేన రాష్ట్ర అధ్యక్షుడిగా బదావత్ శ్రీను నాయక్

*పాల్వంచ టౌన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*





సేవాలాల్ సేన యువసేన రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన బదావత్ శ్రీను నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు సేవాలాల్ సేన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్, త్రిసభ్య కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్ నాయక్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నబాబు నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ప్రధాన పూజారి బొజు మహారాజ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. జాతి యువతను, అభివృద్ధి బాటలో నడిపించాలని, జాతిని జాగృతం చేసి జాతి ఔన్నత్యాన్ని చాటాలని, విద్యా రంగం, ఉద్యోగ రంగంలో, రాజకీయ రంగంలో యువత రాణించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నిరుపేదలకు దుస్తులు పంపిణీ

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 10 - ప్రభాతవార్త:** తన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలోని నిరుపేదలు, వికలాంగులు, వృద్దులకు ఉచితంగా బియ్యం, దుప్పట్లు, చీరెలను కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ చైర్మన్ కొ ద ం వ ం ని ం వా ం



పాండురంగాచార్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పాండురంగాపురం టూ మల్కాన్‌గిరి కొత్త రైల్వే లైన్‌కు బడ్జెట్ మంజూరు చేసినందుకు ఎంపీలకు, రైల్వేశాఖా మంత్రికి, ప్రధాన మంత్రికి కొత్తగూడెం పట్టణ ప్రజల తరపున, జిల్లా తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# కొత్త రైల్వేలైన్ ప్రాజెక్టు వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఎంతో మేలు

## - కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

## - నూతన రైల్వేలైన్ ప్రాజెక్టుల మంజూరుపై కేబినేట్ నిర్ణయం

**కొత్తగూడెం, ఆగస్టు 10 - ప్రభాతవార్త:**

గౌరవ కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పాండురంగాపురం - భద్రాచలం - మల్కాన్‌గిరి కొత్త రైల్వేలైన్ ప్రాజెక్టును గిరిజన ప్రాంతాల ద్వారా నూతన రైలు మార్గాన్ని అందిస్తూ ఇది అసన్సోల్, వరంగల్ మధ్య ప్రత్యామ్నాయ రైలు మార్గంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు జునాగర్హ - నబరంగ్‌పూర్ - జీపూర్ - మల్కాన్‌గిరి - భద్రాచలం - పాండురంగాపురం మధ్య అనుసంధానంను అందజేస్తుంది. ఈ కొత్త రైలు మార్గం జునాగడ్ - నబరంగ్‌పూర్, మల్కాన్‌గిరి - భద్రాచలం - పాండురంగాపురం మధ్య 290 రూట్ కిలోమీటర్ల మేర రూ.7383 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు. ఈ విషయంపై మంత్రి న్యూఢిల్లీలో మీడియా ప్రతినిధులతో, హైదరాబాద్ మీడియాతో వర్చువల్‌గా ఈరోజు అనగా శనివారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన వర్చువల్ విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, ఇతర సీనియర్ అధికారులతో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు




ఎంతో ప్రయోజనం పొందుతాయని కూడా పేర్కొన్నారు. ఇది ఉత్తర, తూర్పు భారతదేశానికి అదనపు రైలు కారిడార్ అవుతుందని, దక్షిణ భారతదేశంలో థర్మల్ పవర్ ప్లాంట్‌లకు బొగ్గును వేగంగా చేరవేయడానికి, అల్యూమినియం, ఇనుప ఖనిజ పరిశ్రమలకు మెరుగైన అనుసంధానాన్ని కలినపంచడంలో ప్రయోజనకారిగా సహాయపడుతుంది. ఈ కొత్త లైన్ ఆంధ్ర, తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులకు విస్త్రత మార్కెట్‌కు కూడా అందిస్తుంది. ఇది ఇప్పటికే ఉన్న విజయవాడ - విశాఖపట్నం - భువనేశ్వర్ - కోల్‌కత్తా కోస్తా తీరప్రాంతానికి నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ - భద్రాచలం - మల్కన్‌గిరి - జయ్‌పూర్ - టిట్లాగడ్‌కు అదనపు రైలు మార్గాన్ని అందిస్తుంది.

గతంలో వామపక్ష తీవ్రవాదం వల్ల ప్రభావితమైన కలహండి, నబరంగ్‌పూర్, కోరాపుట్, రాయగడ, మల్కన్‌గిరి గిరిజన జిల్లాలకు ఈ లైన్ అనుసంధానాన్ని అందిస్తుంది. ప్రస్తుతం ఈ జిల్లాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ప్రారంబమయ్యాయి. శాంతి పునరుద్దరణ జరుగుతోంది. ఈ కొత్తలైన్ కారిడార్ పైన పేర్కొన్న ఒడిశా, తూర్పు గోదావరి (ఆంధ్రప్రదేశ్)




అండ్ భద్రాద్రి కొత్తగూడెం (తెలంగాణ) జిల్లాల సామాజిక - ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఈ కారిడార్ మహానది బొగ్గు క్షేత్రప్రాంతాల నుంచి మధ్య అండ్ దక్షిణ భారతదేశంలో ఉన్న పవర్ ప్లాంట్‌లకు త్వరిత అనుసంధానాన్ని అందిస్తుంది. కొత్త రైల్వేలైన్ విపత్తుల సమయంలో ప్రత్యామ్నాయ రైలు మార్గంగా ఉపయోగపడుతుందని అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. తుఫానుల సమయంలో హౌరా - విజయవాడ తీర మార్గంలో ప్రస్తుతం ఉన్న మార్గాల అనుసంధానం దెబ్బతింటే ఈ ప్రత్యామ్నాయ కొత్త రైల్వే లైన్ ఒడిశాలోని వివిధ జిల్లాలకు అనుసంధానాన్ని అందిస్తుంది. ఇది ఈ ప్రాంతానికి ఆహార ధాన్యాలు, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్‌ను సులభంగా అందించేందుకు కూడా ఉపయోగపడుతోంది. ఈ కొత్త రైల్వేలైన్ ద్వారా బస్తర్ ప్రాంతం నుంచి దక్షిణ భారతదేశానికి 124 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రాజమండ్రి అండ్ విశాఖపట్నం లాంటి రద్దీ కారిడార్‌లను దాటవేస్తూ ప్రత్యామ్నాయ మార్గంగా కూడా పని చేస్తుంది. ఈ ప్రాజెక్టు 1 కోటి పనిదినాల ఉపాధిని సృష్టిస్తుంది. 3.80 కోట్ల చెట్ల పెంపకానికి సమానమైన, 267 కోట్ల కిలోల కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుందని అన్నారు.



## నిర్మాణ పనులను ప్రమాణాలతో సకాలంలో పూర్తిచేయాలి : జీఎం సివిల్

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు10 - ప్రభాతవార్త:**

సింగరేణి పరిధిలోని నిర్మాణ పనులను రక్షణ, నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సంస్థ జీఎం(సివిల్) సూర్యనారాయణ అన్నారు. శనివారం సంస్థ సివిల్ ఇంజినీరింగ్ విభాగం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీస్, రైల్వే స్లైడింగ్స్,క్యాపెక్స్ 2024-25 వార్షిక ప్రణాళిక, తదితర ముఖ్యాంశాలపై 12 ఏరియాల సివిల్ విభాగాధిపతులు, అధికారులకు జీఎం దిశానిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతు అన్ని ఏరియాల పరిధిలో వివిధ దశల్లో ఉన్న సివిల్ నిర్మాణ పనుల ప్రగతిని తెలుసుకున్నారు. నూతన ప్రాజెక్టులకు సంబందించిన ప్రణాళికలను సకాలంలో పూర్తి చేసి, అమలుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ శుభ్రమైన తాగునీటిని కాలనీలకు సరఫరా చేయాలని సూచించారు. ఈసమావేశంలో సివిల్ క్వాలిటీ కంట్రోల్ సెల్, సివిల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ చైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి

### అభినందనలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**కార్పొరేషన్, ఆగస్టు 10,ప్రభాతవార్త:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మనగా చల్లా శ్రీనివాసులు శెట్టి పేరును ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సిట్యూషన్స్ బోర్డు సిఫార్సు చేయడం తెలుగు ప్రజలకు గర్వకారణమని బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మంమాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాసులుశెట్టికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో ఎస్‌బిఐ మరిన్ని విజయాలను సాధించి, మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీనివాసులు శెట్టి నాయకత్వంలో బ్యాంక్ మరింత ముందుకుసాగి దేశ వ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలో కొత్త మార్గదర్శకాలు సృష్టించేందుకు ఆయనకు శక్తినివ్వాలని మనస్పూర్తిగా కోరారు. ఈ పదవి చేపట్టడం ద్వారా దేశ వ్యాప్తంగా తెలుగు ప్రజలఖ్యాతి మరింత పెరుగుతుందని బ్యాంకింగ్ రంగంలో తెలుగు ప్రజల ప్రతిభను ప్రదర్శించే అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

# చితికిన చేనేత బతుకులు



### -మధిర ప్రాంతంలో అంతర్ధానంలో నేత వృత్తి
### -రోజూకూలీలుగా మారి బతుకీడుస్తున్న వైనం
### -బ్యాంక్‌ల రుణాలు,ప్రభుత్వ చేయూత మృగ్యం
### -ఆదుకుని గతవైభవానికి మార్గం చూపాలంటున్న నేతన్నలు

**రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చేనేతరంగాన్ని కులవృత్తిగా కొనసాగిస్తూ, దానిపైనే జీవనం కొనసాగిస్తూ అప్పులపాలై, అర్ధాకలితో ఆత్మహత్యలు చేసుకుంటున్న నేతపనివారి జీవన స్థితిలో మార్పుకు ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టినా అవి వారికి అందని స్థితి...నమ్ముకున్న వృత్తిపని,వంశపరంగా నేర్చుకున్న నైపుణ్యపు పనితనం ఎన్ని ఉన్నా ఇంటిల్లిపాది రోజంతా కష్టించినా కడుపునిండా తిండిదొరకని స్థితి .. చేనేత కళంకారీ నైపుణ్యంతో ఒకప్పుడు ఔరా అనిపించుకున్న నేతన్నలు ఉపాధిహామీ కూలీకి దక్కే భత్యం కూడా దక్కని స్థితిలో ఓపక్క ఆత్మాభిమానం.మరోపక్క ఆకలిబాద జానెడు కడుపుకోసం చేనేతకార్మికులు పడుతున్న వేదన కనులారా చూసిన వారికి కడుపుదహించుకుపోతుంది..దశాబ్దకాలానికి పైగా మధిర డివిజన్‌లో ఈవృత్తి పై మక్కువతో ప్రభుత్వ పథకాలతో తమకేదో వస్తుంది.తమజీవితాలు బాగుపడతాయని జీవితపు ఆశల పల్లకిలో కాలం వెల్లబుచ్చుతున్న చేనేత కుటుంబాల కథనం ఇది.**

మధిర, ప్రభాతవార్త

సిరిసిల్ల ప్రాంతంలోని చేనేత ఆంధ్రప్రాంతంలోని మంగళగిరి కళంకారీ కళలకు ధీటుగా మధిర నియోజకవర్గంలోని చేనేతరంగం ఉమ్మడిరాష్ట్రంలో గుర్తింపుపొందిందటే అతిశయోక్తికాదేమో. ప్రత్యేకించి చిలుకూరు,బోనకల్ మండలం ముష్టికుంట్ల, ఎర్రుపాలెం మండలం సఖినవీడు గ్రామాలలోని వందలాది మంది నేతకారుల చేతుల్లో ఎన్నెన్నో చేనేత వస్త్రాలు రూపుదిద్దుకుని పేరుగడించిన ఘనచరిత్ర వీరిది.

మగ్గం సరుగుడుతో పాటు సదుగుపేకల అందమైన రంగురంగుల దారపుపోగులతో నిండిఉండే ఆ హరివిల్లే కిందకు దిగివచ్చిందా అన్నట్లు ఈప్రాంత చేనేత వస్త్రాలు అలరారేవి అంటే అతిశయోక్తికాదేమో. అలాగే ఆనాటి కాకతీయప్రభువులు మునునూరి నాయకులు, దేంగిచాళక్యరాజులు కూడా ఈప్రాంతంలోని చేనేత వస్త్రాలను ధరించారని ప్రతీతి. మంగళగిరి, ఎర్రుపాలెం ప్రాంతాల మధ్య బంధుత్వాలు ఉండడంతో వారి కళంకారి కళను కూడా వీరు అందిపుచ్చుకుని వీరి నైపుణ్యాలకు మరింత మెరుగుపెట్టి వస్త్రాలను



తయారుచేసేవారనేది చరిత్ర సత్యం.ఆదే విధంగా ఓరుగల్లు ప్రాంత దుప్పట్లను నేసే విధానాన్ని కూడా నేర్చుకుని పాలకులతో షహబాస్ అనిపించారు.

చరిత్రలో దశాబ్దకాలం వరకు తమ ప్రాభవాన్ని కళను ప్రదర్శిస్తూ విరాజిల్లిన ఈప్రాంత చేనేతకళ,వృత్తిపై ఆధారపడిన వారు ప్రాశ్చాత్యనాగరిత ప్రభావానికి కాలానుగునంగా చోటుచేసుకున్న యాంత్రీకీకరణ కుదుపుకు చిక్కి శల్యమై ఔరా అనిపించుకుని గర్వంగా గుర్తింపు పొందిన నేతన్నల కుటుంబాలు ఆకలిదప్పులకు అలమటించే పరిస్తితికి దిగజారింది. 2010వరకు కూడా ఈప్రాంతంలోని చిలుకూరు చేనేతవృత్తితో జీవనం సాగించిన కుటుంబాలు స్పీడు యుగంలో వచ్చి ఆధునిక రంగుల బట్టల ముందు నిలబడలేక ఒడిదొడుగులతో కూడా మా బతుకులు బాగుపడక పోతాయా, పాలకులు మమ్ములను దరిచేర్చుకోలేకపోతారా అన్న ఆశలో ఊగిసలాడారు.

గతంలో ఉమ్మడిరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిపిఎస్ స్కీం కు సంబందించి రూ.12లక్షల మంజూరుకు హామీ లభించినా నేటికీ వీటి జాడ ఇక్కడి చేనేత కార్మికులకు దక్కకపోవడం గమనార్హం. అలాగేరుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం బ్యాంక్‌లను ఆదేశించినా వీరి వద్ద జామీను పెట్టేందుకు ఏమీలేకపోవడంతో బ్యాంకర్లు చీదరించుకున్న సంఘటనలు వీరి దైన్యస్థితికి నిలువుటద్దం. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం చేతివృత్తులతో పాటు చేనేతరంగానికి చేయూతనిచ్చేందుకు తోడ్పాటు నందిస్తున్న క్రమంలో మధిర నియోజకవర్గంలోని నేతవృత్తి కుటుంబాలకు చేయూతనందించడంతో పాటు ఈప్రాంత ప్రాభవాన్ని కళలకు జీవం పోయాలని డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్కను కోరుతున్నారు.

### మాకు పవర్‌లూమ్ కు రుణాలు మంజూరు చేయాలి ..

**(రావిలాల సత్యనారాయణ నేతకార్మికుడు)**

చిలుకూరుగ్రామంలో ఉన్న 50 కుటుంబాలు ఈవృత్తిపై ఆధారపడ్డాయి.ప్రభుత్వం పవర్‌లూమ్ ఏర్పాటుచేసుకునేందుకు రుణాలు మంజూరు చేస్తే మాజీవితాలు బాగుపడతాయి.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

## ప్రైవేట్ కంపెనీలను నమ్మి రైతులు మోసపోవద్దు

## గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను నిర్లక్ష్యం చేసింది

## రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** నాణ్యమైన విత్తనాల ద్వారానే అధిక దిగుబడులు వస్తాయని రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడమే లక్ష్యంగా విత్తన అభివృద్ధి సంస్థ పనిచేస్తుందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఖమ్మంలోని ఇతర విత్తన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో రైతులతో రైతు నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో విత్తనాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలను నమ్మి అన్నదాతలు మోసపోవద్దని ఆయన సూచించారు. విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా తీసుకున్న విత్తనాలు సరిగా మొలకెత్తకపోయినా ఏదైనా సమస్య తలెత్తినా దానికి ప్రభుత్వం జవాబుదారీగా ఉంటుందని రైతులను ఆదుకుంటుందని అదే ప్రైవేటు సంస్థ అయితే రైతులను ఇబ్బంది పెడుతుందని అభిప్రాయపడ్డారు. రైతులు విత్తన అభివృద్ధి



కార్పొరేషన్‌ను తమ కుటుంబంలో చూసుకున్నారని ఇకపై కూడా అదే సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా తృణధాన్యాల పండించడంపై కూడా దృష్టి సారించాలని ఆయన సూచించారు. తృణధాన్యాలకు సంబంధించిన విత్తనాలను కూడా తమ సంస్థ సరఫరా చేస్తుందని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో సాగుకు నెల రోజుల ముందే వ్యవసాయ అధికారులు రైతులను కలుసుకొని ఏ నెలలో ఈ విత్తనాలు వేస్తే బాగుంటుందో సూచించాలని ఆయన వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఖమ్మం వచ్చిన సందర్భంగా తొలుత ఆయనకు కిసాన్ కాంగ్రెస్ నాయకుడు మొక్కల శేఖర గౌడ్ నాయకత్వంలో ఘన స్వాగతం లభించింది.

**– గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను నిర్లక్ష్యం చేసింది –**

గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసిందని ఆయన ఆరోపించారు. రైతు ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అయినా తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా సేవలు అందుతాయని ఆయన అన్నారు.

**– ఆగస్టు 15న సీఎం సభను విజయవంతం చేయండి –**

ఆగస్టు 15 దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజే రైతులను రుణ విముక్తులను చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆ రోజు వైరాలో రుణ విముక్తి భారీ బహిరంగ సభ వైరాలో జరగనుందని ఆ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రుణమాఫీ విషయంలో రేషన్‌కార్డు లేని వారికి రాదని అపోహలు ఉన్నాయని ఆగస్టు 15 తర్వాత లోపాలను సరిచేసి అందరికీ రైతు రుణమాఫీ అందే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వినయ్, ఖమ్మం జిల్లా విత్తనాభివృద్ధి సంస్థ ఆర్ఎం ఎన్.భిక్షం, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, నాయకులు జెర్రిపోతుల అంజని, బచ్చలికూర నాగరాజు, రైతులు పాల్గొన్నారు.






# స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయాలి : నగర మేయర్

**కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** నగరంలోని 26వ డివిజన్ సుగ్గలవారితోటలో పచ్చదనాన్ని పెంపొందించడానికి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి శనివారం చేపట్టినారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా ప్రజలు భాగస్వామ్యం అయ్యి నగరంలోని అన్ని డివిజన్లలో ఆహ్లాదం కలిగించేలా కృషి చేయాలన్నారు. డివిజన్‌లో ప్రతి ఇంటికి రెండు పూల మొక్కలను ఇవ్వటం జరిగింది. కరెంటు తీగల కింద పూల మొక్కలను నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పునుకొల్లు రామబ్రహ్మం, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, జవాన్ రాజు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# 18వ డివిజన్‌లో రోడ్డుపై స్తంభాన్ని వెంటనే తొలగించాలి

## అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలి

**కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** నగరంలో 18వ డివిజన్ సీతారాంనగర్ రోడ్ నెంబర్ 2లో కొన్ని కరెంట్ స్తంభాలు రోడ్డుకు మధ్యలో అస్తవ్యస్తంగా ఉన్నాయి. దీనిలో భాగంగా ఒక స్తంభం ఒక వైపునకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఈ స్తంభానికి దగ్గరలో ఒక పెద్ద మురికి కాలువ కూలి రోడ్ పగిలి రాకపోకలకు చాలా ఇబ్బందిగా తయారైంది. ఈ రోడ్డు గణపతిసెంటర్, నిమ్మతోట, పోలీస్‌లైన్, ప్రవీణ్‌వెంచర్ ఇలా



చాలా కాలనీలకు వెళ్లే ఒకే ఒక ప్రధానమైన రోడ్డు. ఈ పరిస్థితి గురించి ముందు పేపర్ ప్రకటన ఇచ్చి, సంబంధిత అధికారులకు, నాయకులకు వినతిపత్రం ద్వారా విన్నవించుకోవడం జరిగింది. అదే విధంగా రోడ్‌కు ఇరువైపులా రాంప్ సమస్య గురించి అధికారులకు చెప్పడం జరిగింది. ఈ సమస్య తక్షణం పరిష్కరించకపోతే చాలా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. దీంతో ఏరియా ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. తక్షణమే మంత్రులు పరిశీలించి సంబంధిత అధికారులను హెచ్చరించి తక్షణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి

## ఆర్‌సియం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్

## కలెక్టరేట్ వద్ద క్యాథలిక్‌ల ధర్నా

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**




దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు ఎస్సీ రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని ఖమ్మం పీఠం ఆర్‌సిఎం బిషప్ సగిలి ప్రకాష్ శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం మేత్రాసనం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్త కలెక్టరేట్ వద్ద క్యాథలిక్‌ల నిరసన ప్రార్థన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా కేథలిక్‌ల నిరసన ప్రార్థన పిలుపులో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెండు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్యాథలిక్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి దళిత క్రైస్తవుల పట్ల వివక్ష కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కొమ్ము అంటోనీ, ఫాదర్ తప్పెట్ల శౌరి, ఫాదర్ జోజి రెడ్డి, ఫాదర్ బత్తుల జయరాజు, సిస్టర్ సుందరి, లేటు కమిటీ బాధ్యులు యం.ప్రసాద్,కొమ్ము ప్రసాద్,పిల్లి సుందరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక జెడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఖమ్మం పీఠం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్యాథలిక్‌లు ర్యాలీ నిర్వహించి కొత్త కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని నిరసన ప్రార్థనతో ధర్నా నిర్వహించారు.

# మంగీలాల్ కుటుంబానికి పరామర్శ

**రఘునాథపాలెం ఆగష్టు 10, ప్రభాతవార్త :**



రఘునాథపాలెం మండలంలో రాఖ్యాతండాలో ప్రముఖ నేత తేజావత్ మంగీలాల్ కుటుంబాన్ని శనివారం పలువురు నాయకులు పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిడిఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, డివిజన్ నాయకులు కేలోతు పాపారావు, కేలోతు వెంకన్న, తదితరులు కుటుంబాన్ని సందర్శించి వారిని పరామర్శించి ఓదార్చి అండగా ఉంటామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా



**రఘునాథపాలెం ఆగష్టు 10, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేమల్లె రమేష్ తండ్రి రాములు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి పరామర్శించారు. వారికి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడమంతల గంగరాజు యాదవ్, సిహెచ్ శ్రీనివాస్, పి. రామారావు, దానయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- ఇచ్చిన అన్ని అన్నిహామీలు అమలుచేస్తాం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- మణుగూరులో రూ.50లక్షల విలువగల సీసీరోడ్లు ప్రారంభం**



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :* అన్నిరకాల అభివృద్ధే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని తిర్లాపురం, తోగ్గూడెం గ్రామాల్లో రూ.50లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం ఇచ్చిన అన్నిహామీలను అమలుచేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుందని, రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దఎత్తున నిధులు తీసుకువస్తానని అన్నారు. ఇప్పటికే కొత్తగా అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు తయారుచేసి పంపామన్నారు. అశ్వాపురం మండలంలో మారెళ్లపాడు ప్రాజెక్టు ద్వారా మండలానికి సాగునీరు అందిస్తానన్నారు. మణుగూరు మండలంలో రేగులగండి చెరువును అభివృద్ధి చేసి అక్కడి నుంచి మండలంలోని అన్నిచెరువులను నింపుతామని అన్నారు. పినపాక మండలంలో పులుసుబొంత ప్రాజెక్టును నిర్మించేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే ప్రాజెక్టు ఫైల్ ఫైనాన్స్ వద్ద ఉందన్నారు. ఏజెన్సీలోని అన్ని గ్రామాల్లో అంతర్గతరోడ్లను అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు గ్రామాల్లో మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అర్హులైన ప్రతిఒక్కరికి ఇండ్లు మంజూరుచేయడం జరుగుతుందన్నారు. కొత్తగా రేషన్‌కార్డులు ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటుచేసిందని, త్వరలోనే ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ రామారావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కోటేశ్వరరావు, గాండ్ల సురేష్, వీరంకి వెంకట్రావుగౌడ్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జేవీ.రమణకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జేవీ.రమణ బదిలీపై కేటీకే 1అండ్5కు ఏజెంట్‌గా వెళుతున్న సందర్భంగా శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జీఎం వీరభద్రరావు, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(ఎఫ్అండ్ఏ) అనురాధ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావు, పీఏటూజీఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో హెల్త్‌క్యాంపులు


*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్, కాళీమాత ఏరియా తదితర ఆరోగ్యకేంద్రాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ హెల్త్‌క్యాంపులో పాల్గొని స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాలపరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, రామలక్ష్మి, మనీష, నాగమణి, రవి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఐఎఫ్‌సీ డైరెక్టర్ రాములు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం ఐఎఫ్‌సీ డైరెక్టర్ వి.రాములు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం దామర చర్ల వెళుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయని స్పందించిన స్థానికులు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువులకు సమాచారం అందించారు. కాగా తీవ్ర గాయాలైన వ్యక్తి సాయి దామరచర్ల గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు.

## గాయపడిన బిసి గురుకులం విద్యార్థికి న్యాయం చేయాలి

*అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.*



బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం బిసి గురుకులంలో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన ఖమ్మం జిల్లా చింతకాని మండలానికి చెందిన దండుగుల సాయికిరణ్‌కు న్యాయం చేయాలని ఎఐఎస్ఎఫ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఈసపల్లి పవన్‌సాయి డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లక్ష్మీపురం బిసి గురుకులంలో జరిగిన ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ముక్కుకు గాయమైన విద్యార్థి ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని, చికిత్స చేయించుకునే స్తోమత లేని విద్యార్థి తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో వున్నారని తెలిపారు. గురుకులంలో ఆర్‌సీఓ డిసీఓ ప్రిన్స్‌పాల్‌ల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరిందని, విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నారని ఆర్‌సీఓ పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. విద్యార్థి చికిత్సకు అయ్యే ఖర్చును బిసి కమీషనరేట్ భరించాలని కోరారు.

## పదోన్నతిపత్రాలు సకాలంలో అందజేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 10 :* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేపీయూజీ మైన్ నందు జనరల్ మజ్దూర్ పదోన్నతిపత్రాలను సకాలంలో అందజేయాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం స్థానిక టీబీజీ కేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2023 సంవత్సరం నాటి బదిలీ కార్మికులకు చెందిన జనరల్‌మజ్దూర్ ఆర్డర్లను యాజమాన్యం ఇప్పటివరకు అందజేయలేదన్నారు. 2024 ప్రారంభంలో అందాల్సిన ఆర్డర్ కాపీలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. కేపీయూజీ మైన్ అధికారుల నిర్లక్ష్యం, వెల్ఫేర్ ఆఫీసర్ లేకపోవడం వలన 11మంది కార్మికుల రెగ్యులరైజేషన్ ఆర్డర్లు అందకపోవడంతో కార్మికులు ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

**-కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల నుంచి స్వగ్రామం వెళ్తుండగా చోటుచేసుకున్న ఆటో ప్రమాదం**

**-ఆశ్రమ పాఠశాల నుంచి ఎందుకు పంపారని ప్రశ్నించిన తల్లిదండ్రులు**

**-ఇంటికి వెళ్తామనే సమాచారం ఇవ్వకుండా వెళ్ళారంటున్న పాఠశాల హెచ్ఎం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



కొత్తపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి ఇంటికి వెళ్ళే క్రమంలో ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన పలువురికి కలిచి వేసింది. ఆ తల్లిదండ్రులకు కడుపు శోకాన్ని మిగిల్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన కుంజా దీపక్ (13) అనే విద్యార్థి దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో ఉన్న గిరిజన బాలుర వసతి గృహంలో 8వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో చదువుతున్న మరో నలుగురు విద్యార్థులతో కలిసి ఆశ్రమ పాఠశాల నుంచి బయటకు వచ్చి తమ స్వగ్రామం వెళ్ళేందుకు ఆటోను ఎక్కారు. ఆటోలో ప్రయాణిస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం తునికిచెరువు గ్రామ సమీపంలోని ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని కారు ఆటోను ఢీ కొట్టి వెళ్ళింది. దీంతో ఆటో బోల్తా కొట్టగా ఆటోలో ఉన్న కుంజా దీపక్ కింద పడిపోగా అతనిపైకి ఆటో పల్టీ కొట్టింది. దీంతో దీపక్ తలకు తీవ్ర గాయం కాగా ఆటోలో ప్రయాణిస్తున్న మరికొందరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా దీపక్ మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. దీంతో సమాచారం అందుకున్న విద్యార్థి కుటుంబసభ్యులు, బంధువులు భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి వెళ్ళి కన్నీరుమున్నీరుగా విలపించారు. జరిగిన సంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను పాఠశాల సిబ్బంది ఇంటికి పంపడం ఏంటని, అలా పంపి ఉండకపోతే ఈ ప్రమాదం చోటుచేసుకునేది కాదని వారు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా పాఠశాల హెచ్ఎం, సిబ్బంది వాదన మరో విధంగా ఉంది. పాఠశాల నడుస్తున్న సమయంలో విద్యార్థులు ఎవరికి చెప్పకుండా పాఠశాల నుంచి బయటకు వెళ్ళిపోయారని, తమను పర్మిషన్ ఏమీ అడగలేదని పాఠశాల సిబ్బంది మరో రకంగా వాదిస్తున్నారు. ఏది ఏమైనా ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి అనుకోని ప్రమాదంలో మృతిచెందడం పలువురిని కలిచివేసింది. జరిగిన సంఘటనపై ఎటపాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

*ఇల్లెందు అర్బన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*




సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో నిరుద్యోగ, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు ఇస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఏరియా సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇల్లెందు ఏరియాలోని సింగరేని సేవా సమితి ఆధ్వర్యంలో 24 ఏరియా, జేకే కాలనీలో నిర్వహించినటువంటి టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్ కోరునసల్లో శిక్షణ పొందిన మహిళలకు తెలంగాణ ఖాధీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జేకే కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సేవా సమితి ద్వారా వివిధ విభాగాల్లో నిర్వహించిన ఉచితనైపుణ్యాభివృద్ధి శిక్షణకు హాజరైన వారు శిక్షణకే పరిమితం కాకూండా రోజూ సాధన చేసి ప్రస్తుతం ఉన్న మార్కెట్‌లో పోటీ పడే విధంగా మరింత నైపుణ్యాన్ని సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, మంగ్తా, కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ ఐసాయి స్వరూప్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

# గంగారం తండా అశోక్ కుమార్ ఏఈగా నియామకం

## అభినందించిన గ్రామస్తులు

*కారేపలి, ఆగస్టు 10, ప్రభాతవార్త :*



కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన రైతు నూనావత్ మోతిలాల్ కుమారుడు అశోక్ కుమార్ ఏఈగా ఎంపిక అయ్యాడు రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీ పరిధిలో ప్రకటించిన ఏ ఈఈ పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సెక్షన్ లో విడుదల చేసిన ఫలితాల్లో ఏ ఈఈ గా నియామకం పొందారు. పేద రైతు కుటుంబంలో జన్మించిన యువకుడు అనునిత్యం శ్రమించి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఆల్రెడీ ఈ యువకుడు ప్రాజెక్టు సైంటిస్ట్ ఇన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓకేన్ టెక్నాలజీలో పని చేస్తున్నాడు. చిన్నతనం యువకుడు అనునిత్యం శ్రమించి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు ఆల్రెడీ ఈ యువకుడు ప్రాజెక్టు సైంటిస్ట్ ఇన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓకేన్ టెక్నాలజీలో పని చేస్తేన్నాడు చిన్నతనం నుంచి తండ్రి చెప్పిన బాటలో నడుస్తూ చదువులో సైతం కష్టపడి ఈ స్థాయికి ఎదగడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సింగరాజుపల్లిలోని ఫర్టిలైజర్‌షాపులో చోరీ

*దేవరుప్పుల, ఆగస్టు 10 ప్రభాతవార్త :*

మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున ఫర్టిలైజర్ షాపులో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శ్రీమల్లికార్జున ఫర్టిలైజర్ షాపు వెనుకవైపు డోరు పగులకొట్టి కౌంటర్‌లోఒని రూ.20వేల నగదుతోపాటు రెండు సిసికెమెరాలు, రూటర్‌ను దొంగిలించారని, మొత్తం రూ.40వేలు దొంగిలించినట్లు తెలిపారు. ఈసంఘటనపై ఫర్టిలైజర్‌షాపు యజమాని చిర్ర రాజు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి సంఘటన స్థలానికి క్లూస్‌టీం ద్వారా ఫింగర్‌ప్రింట్స్ తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ సంబురాలు

## టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు

*కారేపల్లి, ఆగస్టు 10,, ప్రభాతవార్త :*

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవంలో కేవీ కృష్ణారావు అధ్యక్షతన మాణిక్యారంలో యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి విద్యారంగానికి మరింత నిధులు పెంచి అన్ని మేనేజ్‌మెంట్‌లు పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. హక్కులు బాధ్యతలు 2నేత్రాలుగా అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలుగా 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫన) తెలుగు 2 రాష్ట్రాల్లో స్వర్ణోత్సవాలు జరుపుకుంటుంది. యుటీఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమాన్ని శిఖరాగ్రాన నిలిపి ఐక్య ఉద్యమాలు నిర్మించి, ప్రముఖ విద్యావేత్తలు చుక్కారామయ్య, ప్రొఫెసర్ కె నాగేశ్వర్‌రావు, లక్ష్మణరావు, బాలసుబ్రమణ్యం లాంటి 9మందిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా గెలిపించుకున్న ఘనత యుటీఎఫనదేనని అన్నారు. ఉపాధ్యాయకులకు రీగ్రూపిపంగ్ స్కేల్ సాధించడం అప్రెంటీస్ విధానం రద్దు చేయించడం, 2సంవత్సరాల కాలానికి 2 నోషనల్ ఇంక్రిమెంట్‌లు సాధించిదన్నారు. 2008లో 13రోజులు సమ్మె జయప్రదం చేయటం, 2005 నుండి సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్‌లతో 3సార్లు ఛలో పార్లమెంట్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మించి సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరంతరం పోరాటం బాటలో నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌గా అవతరించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాయాత్ర నిర్వహించి, ప్రాథమిక పాఠశాలలకు క్లాసు కోక టీచర్, క్లాసుకో గది ఉండేటట్లుగా అభివృద్ధి చేసి ఇంగ్లీష్ మీడియం ప్రారంభించాలని డిమాండ్ చేసిన ఫలితంగా ప్రభుత్వం అన్ని పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించిందని తెలిపారు. కోవిడ్ సమయంలో వలస కార్మికులకు ఉపాధ్యాయుల ద్వారా ఖమ్మం జిల్లాలో రూ. లక్షలు విరాళాలు సేకరించి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సామాజిక స్పృహను చాటి చెప్పింది. లాక్‌డౌన్ సమయంలో విద్యార్థులు చదువుకు దూరం కాకుఊడదని తల్లిదండ్రులను సంప్రదించి సర్వే నిర్వహించి ఆన్‌లైన్ క్లాసులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఆన్‌లైన్ క్లాస్‌లు ప్రారంభించడానికి కృషి చేసిందని గుర్తు తెచ్చారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో ఉపాద్యాయుల సంక్షేమానికి గత 50సంవత్సరాలు యుటీఎఫ్ ప్రస్తానంలో అవిశ్రాంత పోరాటాలు, అసాధారణ విజయాలు ఆవిర్భావం నుండి నేటి వరకు క్రమశిక్షణకు మారుపేరుగా అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తూ సమస్యల సాదనలో పోరాట మార్గంలో పయనిస్తున్న ఏకైక సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని కొనియాడారు. యుటీఎఫ్ సభ్యులకు, కార్యకర్తలకు ఉపాధ్యాయులకు నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బి మంగీలాల్, ఉపాద్యక్షులు బి సూర్య, ఆర్ నాగలక్ష్మీ, కోశాధికారి ఎం నాగేశ్వరరావు, కార్యదర్శులు టీ లకుపతి, గంగాధర్, రామారావు, సోమయ్య, రాంజీ, సక్రాం, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన వస్తువులు

## టీవీ, బట్టలు, గ్యాస్, నగదు నష్టం

*కారేపల్లి, ఆగస్టు 10,, ప్రభాతవార్త :*



సింగరేని మండలం గుంపెల్లగూడెం గ్రామం ఎస్సీ కాలనీలో శనివారం తెల్లవారుజామున జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో టీవీతో పాటు నగదు, దుస్తులు కాలిపోయాయి. వివరాల్లోకేళ్తేఎస్సీ కాలనీలో ఎర్రబెల్లి లక్ష్మయ్య ఇంట్లో శనివారం తెల్లవారుజాయున 3 గంటల సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగింది ఈ ప్రమాదంలో టీవీ ఇంట్లో ఉన్న అన్ని వస్తువులు బట్టులతో సహా గ్యాస్ పోయి తో సహా ఇంట్లో ఉన్న డబ్బులు వ్యవసాయ కూలీల కోసం దాచిన డబ్బులతో సహా అన్ని మంటల్లో కాలిపోయినాయి బాధితుడు లక్ష్మయ్య మాట్లాడుతూ నిద్ర సమయంలో ఉన్నప్పుడు ఒకేసారి మంటలు రావడంతో మేల్కొచ్చిందన్నారు ఈ ఘటనలో ఆధార్ రేషన్ ఓటర్ ఐడి కార్డులు కాలిపోయాయన్నారు వరి పొలం నాటు కోసం కూలీలకు ఇవ్వాలని తీసుకొచ్చిన నగదు కూడా కాలిపోయిందన్నారు ప్రభుత్వమే మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.




# టీయూసీఐలో ఇఫ్టూ విలీనం నిర్ణయం

*ఇల్లెందు అర్బన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



దేశ రాజధాని ఢిల్లీలో ఇఫ్టూ, టీయూసీఐల మధ్య కారఇ్మక సంఘాల ఐక్యత గురిం, కార్మిక హక్కుల పోరాట గురించి ప్రపంచంలో దేశంలో కార్మిక వర్గంపై జరుగుతున్న దాడుల గురించి, కార్మిక వర్గం పోరాడాల్సిన కర్తవ్యం గురించి చర్చలు జరిగాయి. దేశంలో భావ సారూప్యత కార్మిక వర్గం సంఘాలన్నీ ఏకం కావాల్సిన ఆవశ్యకత గురించి చర్చించారు. కార్మిక వర్గ ఐక్యత ముందు పెట్టుబడిదారీ వర్గం ఓడిపోవాల్సిందేనన్నారు. రాజీలేని పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవడమే కాకుండా దోపిడీ పీడనలేని పరిస్థితులు అభివృద్ధి చేసుకోగలుగుతామనే అవగాహనకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జాతీయ అధ్యక్షుడు అమ్రిత్ పటేల్, ఉపాధ్యక్షులు అలీక్ చక్రవర్తి, ఉమాకాంత్, అరవింద్ నాయర్, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, సూర్యం, నరేందర్, ఎస్ఎల్ పద్మ, ఎం.హన్మేష్, సహాయ కార్యదర్శి రాజన్న, వెంకటేష్, ఆశీర్వాదం, ప్రవీణ్, అరుణ్‌కుమార్, షేక్ యాకూబ్ షావలి, సాంబశివుడు, అశోక్, జగన్ సింగ్, మల్లేష్, సాంబశివుడు, ఆర్. మధుసూధన్‌రెడినడ, తిరుపాల్, ముతనతన్న, సత్యక్క, వెంకటేష్, రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

# ప్రతీ ఉద్యోగి రక్షణతో పనిచేయాలి :జీఎం

*ఇల్లెందు అర్బన్, ఆగస్టు 10 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ సీఎండీ బలరాం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో పాటుగా వివిధ గనులు, విభాగాల అధికారులు, పిట్ సేఫ్టీ కమిటీ, మైన్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... ఈ ఏడాది సింగరేణి సంస్థలో ప్రమాదాలు నివారించేందుకు ప్రతీ ఉద్యోగి తనవంతు సహాయ సహకారాలు అందించాలని, సంస్థ ప్రమాదాల నివారణకు నూతన విధివిధానాలను, నూతన సాంకేతిక పరికరాలను సమకూర్చుతుందని అన్నారు.సంస్థలో పనిచేసే కార్మికుడి నుంచి పై స్థాయి అధికారి వరకు ప్రతీ ఒక్కరూ రక్షణ విషయం అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ వి.శ్రీనివాస్, డీజీఎం మోహన్‌రావు, మేనేజర్లు సౌరబ్ సుమన్, పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్లు రాజు, శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

# విష్ణు దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న కడియం

*చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామదేవతను శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. గత ఆరునెలల క్రితం శ్రీపతిపల్లి గ్రామంలో కొండా దంపతులు సురేఖ మురళీ కొండ సినిమాను గ్రామంలో మొదలుపెట్టగా గ్రామంలోని దేవత విష్ణు దుర్గమ్మను దర్శనం చేసుకొని సినిమా సూపర్‌హిట్ కావాలని మొక్కులు అప్పగించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. గ్రామ ప్రజలు తన దగ్గరికి ఏసమస్య ఉన్నా వచ్చి కలిసినా పరిష్కరించే బాధ్యత నాదేనన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## దమ్మపేటలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

క్వింట్ ఇండియా ఉద్యమస్పూర్తితో దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు తాకట్టుపెట్టే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. శనివారం రెండు సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో కేంద్ర తీరును నిరశిస్తూ కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎఐపికెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, ఎఐపికెఎంఎస్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాములు మాట్లాడుతూ గత నెల పార్లమెంట్‌లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక,






రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా ఉందన్నారు. సామాన్యులపై 30వేల కోట్లు పన్నుల బారం విధిస్తే సంపన్నులకు మాత్రం రూ.29వేల కోట్లు రాయతీలు ఇచ్చారన్నారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం వాటిని ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడబీకారన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవన్నారు. నాడు విదేశీ పాలకులు దేశం విడిచి పోవాలని క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని నేడు కూడా కేంద్ర బిజెపి పాలన వెళ్ళగొట్టాలని, రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్, పోతుగంటి లక్ష్మణ్, నరిరికంటి నాగేశ్వరరావు, కురసం ముత్యాలరావు, వగ్గెల ప్రసాద్, పండూరి వీరబాబు, రామారావు, రమేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల మనవడు హితేష్ ఆధ్వర్యంలో దురదపాడు పాఠశాలకు బెంచీల ఏర్పాటు

*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనవడు హితేష్ ఆధ్వర్యంలో మండలంలోని దురదపాడు ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా బెంచీలను ఏర్పాటు చేశారు. దాదాపు రూ.1లక్ష విలువ చేసే ఈ బెంచీలను శనివారం పాఠశాలకు సరఫరా చేసి అక్కడ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, ఎంఇఒ కీసరి లక్ష్మి, నాయకులు కాసాని నాగ ప్రసాద్, మడకం సుశీల, ఎర్రా వసంతరావు, అచ్యుతరావు, కెవి, తుమ్మల కుటుంబ సభ్యులు విజయ్, శేఖర్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

*దమ్మపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త:*



దమ్మపేట మండలంలో ఘర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కె రంగా రవి కిరణ్ నాయకత్వంలో దమ్మపేట మండల బిజెపి అధ్యక్షులు ఎల్ ప్రశాంత్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మయ్య మాట్లాడుతూ ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి వివరించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు ముసలయ్య, నియోజక వర్గ కన్వీనర్ గొట్టుపల్లి దుర్గ శ్రీనివాస్, రూప నాగరాజు, కృష్ణవేణి, పసుమర్తి పుల్లారావు, నారపోగు నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతి పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి...

### బంజారా భాషను రాష్ట్ర భాషగా గుర్తించాలి....

### జిల్లా మహిళా ఇన్‌చార్జీగా ఝాన్సీభాయి

### భద్రాద్రి జోనల్ ఇన్‌చార్జీ బాలునాయక్

*కారేపల్లి, ఆగష్టు 10, ప్రభాతవార్త :*

లంబాడ జాతి పునర్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని భవిష్యత్తులో ఐక్యవేధిక చేపట్టే కార్యక్రమాలను యువత ఉండాలని భద్రాద్రి జోనల్ 3 జిల్లాల ఇన్‌జార్జ్ బానోత్ బాలు నాయక్ శనివారం పేర్కొన్నారు. రకారేపల్లి మండల కేంద్రంలోని సీతారామ హోటల్‌లో శనివారం లంబాడీల ఐ క్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా॥ రాజ్‌కుమార్ జాదవ్, రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త (చీఫ్ కో ఆర్డినేటర్) రమేష్ జాదవ్, జె గుగులోత్ ఆదేశానుసారం మండల యూత్ వింగ్ ఇన్‌చార్జీ బానోత్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి భద్రాద్రి జోనల్ (మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాల ఇన్‌చార్జీ బాలు నాయక్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాజకీయ పార్టీలకు అతీతంగా లంబాడీల ఐక్యవేదిక పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిలానంలలో అత్యధికంగా గిరిజనులు ఉండడం వలన గిరిజన లంబాడి బిడ్డలంతా ఐక్యమత్యంగా ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. లంబాడి బంజారా భాషను రాష్ట్ర భాషగా గుర్తించాలని, దేశంలోనే లంబాడీ భాషకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. లంబాడీలు జరుపుకునే గోర్ ధర్మ పండుగలైనా సేవాలాల్ మహారాజ్ జయంతి, సీత్లా పండుగ, తీజ్ పండుగలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలవు దినాలుగా ప్రకటించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లైవ్ నివేధిక పై భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలకు యువత అండగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలపై యువత విస్తృతంగా భాగస్వాములు అవ్వడంపై అవగాహన కలిగించి వారిని జాతి పునర్ నిర్మాణంలో భాగస్వాములను చేసే విధంగా జిల్లా నియోజకవర్గ, మండల కోఆర్డినేటర్లు, ఇన్‌చార్జీలు బాధ్యతలు చేపట్టాలని కోరారు. అనంతరం లంబాడీల ఐక్యవేదిక లైవ్ నియామక పత్రాలను ఖమ్మం జిల్లా , వైరా నియోజకవర్గం, కారేపల్లి మండల కో ఆర్డినేటర్‌లు, ఇన్‌చార్జీలకు భద్రాద్రి జోనల్ ఇన్‌చార్జీ బాలు నాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి భూక్యా రమేష్ నాయక్, జిల్లా మహిళా విభాగం ఇన్‌చార్జీ భూక్యా ఝాన్సీ భాయి, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జీ వాంకుడోత్ గాంధీనాయక్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గుగులోతు శ్రీను నాయక్, నియోజకవర్గ సాంస్కృతిక కార్యదర్శి వాంకుడోత్ శ్రీను నాయక్, కారేపల్లి మండల కో ఆర్డినేటర్ ఆంగోత్ రవికుమార్ నాయక్, మండల ఇన్‌చార్జీ హట్కర్ రాంబాబు నాయక్, మండల సంయుక్త కార్యదర్శి బాదావత్ నవీన్ నాయక్, బంజారా యువకులు తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాలకు బెంచీల వితరణ

*దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,10,ప్రభాతవార్త*



మండల పరిధిలోని దురదపాడు పాఠశాలకు చేతన స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరావు మనువడు తమ్మల వల్లభనేని హితేష్ బెంచీలను వితరణగా అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హితేష్ మాట్లాడుతూ తన తాతాగారి వలె సేవా కార్యక్రమాలు చేయాలని అలోచన రావటంతో తల్లి తండ్రులకు తెలిపాపని వారి అశీర్వదంతో చేతన స్వచ్ఛంద సంస్థ ప్రారంభించానన్నారు. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు దురదపాడు పాఠశాలకు విద్యార్థిని, విధ్యార్థులకు చదువుకునే విధంగా పాఠశాల ప్రధానఉపాధ్యాయురాలు సున్నం నాగమణిఎమ్ఇవో లక్ష్మి, గ్రామస్తుల సమక్షంలో బెంచీలను వితరణగా అందించటం జరిగిందన్నారు. ఎమ్ఇవో లక్ష్మి, గ్రామ పెద్దలు చిన్న వయస్సు లోనే సేవా కార్యక్రమాలు చేస్తున్నా హితేష్‌ను అభినందిస్తు, యువత హితేష్‌ను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయటానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హితేష్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజి ఎంపిపి సోయం ప్రసాద్, కె.వి. సత్యన్నారాయణ, కొయ్యల అచ్యుతరావు, యర్ర వసంతం, కాసానిప్రసాద్, రాజేష్, మంగేశ్వరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. రమేష్, మస్తాన్ వలి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిజి ఎంట్రన్స్‌లో వికెడివి విద్యార్థిని ప్రతిభ

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*



పిజి ఎంట్రన్స్ ప్రవేశ పరీక్షలో అశ్వారావుపేట వికెడివిఎస్ రాజు డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినిని మంచి ప్రతిభ కనబర్చింది. స్థానిక వికెడివి కళాశాలలో ఇంటర్ పైపిసి, డిగ్రీ బిజెడ్‌సి చదువుతున్న జంజునూరి ప్రవళిక కెమిస్ట్రీ విభాగంగా ఇటీవల పిజి ఎంట్రన్స్ పరీక్ష వ్రాసింది. కాగా శనివారం విడుదల కాబడిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రవళిక 20వ ర్యాంక్ సాధించింది. కళాశాలకు చెందిన విద్యార్థిని మంచి ర్యాంక్ సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ప్రవళికకు శుభాకాంక్షలు తెలిపారు.

## పత్తి పైరులో రసం పీల్చే పురుగులను నివారించాలి

*మేళ్లచెరువు ఆగష్టు 10 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పత్తి పైరులో రసం పీల్చే పురుగులను నివారించాలని కోరారు. పురుగుల నివారణకు, కాండానికి బొట్టు పెట్టే పద్ధతిలో నివారించాలని, పేనుబంక, పచ్చదోమ తెల్లదోమ ఆశించి పైరును నష్టపరుస్తునా న్నయని దీనిని నివారించేందుకు రోలింగ్‌స్టమ్ అప్లికేటర్ సాయంతో పత్తి కాండానికి మద్యబాగాన ఒక అంగుళం మేర మం దు పూసే విధానాన్ని అవలంబించాలన్నారు. పంట విత్తిన 20 రోజులకొకసారి మొత్తంమీద 3 సార్లు మోనో క్రోటోపాస్, ఇమిడాకో ్లపిడ్ మందులను కాండానికి పూ యాలన్నారు. పత్తిపైరులో మెగ్నీషియం లోపం వల్ల ఆకులు ఎండిపోతున్నాయని, దీనిని నివారించేందుకు లీటర్ నీటిలో 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్‌ను కలిపి ప త్తి మొక్కలపై పిచికారీ చేస్తే మెగ్నీషియం లోపంను నివారించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతాంగ సదస్సును విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**వైరా, ఆగస్ట్10,ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్15న జరిగే వ్యవసాయ రైతాంగ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని శాంతినగర్ వదనద ఏర్పాటు చేస్తున్న వ్యవసాయ రైతు సదస్సు సిఎం సభ వేదిక ప్రాంగణాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాటానడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఆగస్ట్15న వైరా నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయయ రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సదదస్సులలో రెండు లక్షల రుణమాఫి, సీతారామ ప్రాజెక్ట్, గోదావరి జలాల నీటి విడుదల సంబరాలు జరుపుకుంటామని తెలిపారు. వైరాలో ఏర్పాటు చేస్తున్న సిఎం సభ వేదిక ఏర్పాటును పరిశీలించేందుకు రేపు భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలిస్తారని తెలిపారు. సభ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం డిసిపి శ్రీనివాస్, ఏసిపి రెహమాన్, పలు శాఖల అధికారులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో కరాటేలో న్యూలిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులకు ఓవరాల్ చాంపియన్‌షిప్



**వైరా, ఆగస్ట్10,ప్రభాతవార్త:** వరంగల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 9వ జాతీయ షోటాఖాన్ కరాటే చాంపియన్‌షిప్ 2024పోటీల్లో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు వివిధ క్యాటగిరిలో పాల్గొని ఓవరాల్ కరాటే చాంపియన్‌షిప్‌లు కైవసం చేసుకొని తమ సత్తాను చాటారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.కృష్ణవిశ్వశ్రీ అమృత వర్షిని జైసుస్ అలేష్ ఎం.దినేష్‌సాత్విక్ గణేష్ లోకేష్ రాజేష్ కినిత్ బ్రౌన్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు , డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ కరాటే అనేది ఒక యుద్ధ కళని చెప్పారు. అలాంటి యుద్ధకళను పాఠశాలలో ప్రవేశపెట్టి కరాటే కోచ్ సహాయంతో విద్యార్థులు ఎంతో క్రమశిక్షణగా ఓర్పుతో సాహసోపేతమైన కరాటేని నేర్చుకోవడమే కాకుండా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని వివిధ పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాపాడుకునేందుకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. కరాటే పోటీల్లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో సామినేని నర్సింహారావు, కరాటే మాస్టర్ మహబూబ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొణిజర్ల మండలంలో బెల్ట్ షాపుల దందా

**- బెల్ట్, వైన్ షాపుల యజమానుల కుమ్మక్కు**
**- ఇష్టారీతి ధరలతో మద్యం విక్రయాలు**
**- అబ్కారీ శాఖ అధికారుల కనుసన్నల్లోనే దోపిడి**



**కొనిజర్ల, ఆగస్టు 10,, ప్రభాతవార్త:** బెల్ట్ షాపుల దందాకు హద్దూ అదుపు లేకుండా పోయింది... మద్యం వ్యాపారులంతా ఉమ్మక్కై దొంగలు దొంగలు పంచుకున్నట్లు ఎమ్మార్పీ ధరలకు కాకుండా ఇష్టారీతిగా తమ జేబులు గుల్ల చేస్తున్నారంటూ మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు.. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వదిలేయడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి ప్రజల మత్తును, బలహీనతలను ఆసరా చేసుకుని పెద్ద ఎత్తున మద్యం విక్రయాలు చేసి కలిసొచ్చే ఆదాయం పైనే పాలకులు దృష్టి పెడుతున్నారని ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని పలు విమర్శలు వెల్లువెత్తుతున్న కొణిజర్ల మండలంలో బెల్ట్ షాపుల దందాపై ప్రభాత వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం.. మద్యం షాపులు ఎమ్మార్పీ ధరలకే మధ్యాన్ని విక్రయించాలనే అబ్కారీ శాఖ ఆదేశాలు కేవలం ప్రకటనలకే పరిమితమేనట్లు స్పష్టంగా కనిపిస్తోంది మద్యం షాపుల యాజమాన్యం గ్రామాల్లో ఆయా బెల్ట్ షాపుల ద్వారా మధ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ తమ జేబులు ఖాళీ చేస్తున్నారంటూ మద్యం ప్రియులు పేర్కొంటున్నారు. ఒక్కో మద్యం బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు ఆదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. కొనిజర్ల మండల పరిధిలో మద్యం విక్రయాలు కొనసాగించుటకు నాలుగ మద్యం షాపులకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఆయా మద్యం దుకాణాల ద్వారా మధ్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలనే నిబంధన ఉన్నా అటువంటి నిబంధనలను తుంగలో తొక్కిన మద్యం షాపుల యజమానులు గ్రామాల్లోని బెల్ట్ షాపుల యజమానులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చు ఉన్నారు, మండల పరిధిలో ముప్పైకి పైచిలుకు గ్రామాలు ఉండగా ఒక్కో గ్రామంలో ఐదు నుండి పది, పదిహేను వరకు, మొత్తంగా వందల సంఖ్యలో వెలిసిన బెల్ట్ షాపుల ద్వారా మద్యాన్ని సరఫరా చేయడం, వారి నుండి మద్యం ప్రియులకు వక్కో మద్యం బాటిల్కు 20 నుండి 30 రూపాయల వరకు రేటు పెంచి అధిక ధరకు మమధ్యాన్ని విక్రయింప చేయడంతో మందుబాబులజేబు గుల్ల చేస్లున్నారు. ఇంత యదేచ్ఛగా మద్యం దుకాణదారల నుండి బెల్ట్ షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నా కూడా సంబంధిత అబ్కారీ శాఖ అధికారులు కేవలం ప్రకటనల వరికే పరిమితమై కనిసం గ్రామాల్లో నెలకొన్న బెల్ట్ షాపుల దందాపై నామమాత్రుపు దాడులు కూడా చేయకపోవడం పై విమర్శలు వెలివెత్తుతున్నాయి. కూలివాడి బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు... గ్రామీణ ప్రాంతాల్లో పొద్దంతా కష్టపడి పని చేసే కూలీ జనంలో కొంతమంది సాయంత్రానికి ఎంతో కొంత మద్యం సేవించటానికి అలవాటు పడి ఉన్నారు. వారికి గల ఆ బలహినత వల్ల అనేక పేదల కూలీల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్న సత్యం అందరికీ కళ్ళ ఎదుటే కనిపిస్తుంది. కాగా ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నప్పటికీ కొంతమంది స్వార్థ మద్యం వ్యాపారులు ఆ బక్క చిక్కినోళ్ల బలహీనతపై కోట్లాది రూపాయలు అదనపుదారులుగా వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారు. వారిని అలవాటు నుండి మాన్పించడం కష్టం కావచ్చు కానీ ఈ ఎమ్మార్పీ ధరలకైనా కనీసం వారికి అందించి సీసాకు 20 లేదా 30 రూపాయలు మేరా అదనపు భారం పబకుండా వారిని ఆదుకోవాల్సిన సర్కారు లేదా ఆప్కారి శాఖ అధికారులు ఆ వైపు ఒక్క అడుగు కూడా వేయకపోవడం దుర్మార్గమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు అదనపు ధరలను కట్టడి చేయకపోగా ఆ బలహినుల బలహీనతనే సొమ్ము చేసుకుని రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు నిర్వహించి తద్వారా ఆదాయం పొందడం పైనే ప్రభుత్వం దృష్టి సారిస్తుంది తప్ప ప్రజల ఆరోగ్యాన్ని బాగు చేసే దానిపై దృష్టి పెట్టడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమ పద్ధతిలో బెల్ట్ షాపులు ద్వారా, జరుగుతున్న అక్రమ దోపిడీని అడ్డుకోవాలని గ్రామీణ పేదల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధత కుటుంబానికి మైనార్టీ నేత గౌసుద్దీన్ చేయూత

**- రూ. 5వేలు నగదు బియ్యం అందజేత**



**కారేపలి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** సింగరేణి గ్రామ పంచాయితీ భరత్‌నగర్ కాలనీకి చెందిన తోగర ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి టీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ నగదు బియ్యాన్ని శనివారం అందజేశారు,సింగరేణి గ్రామ పంచాయితీ మాజీ వార్డు మెంబర్ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 50కేజీలు బియ్యం రూ. 5వేలు ఇచ్చి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ ఎండి కలియుల్లా, తోదర రమేషన, సోమందల నాగరాజు, పోతయ్య, ఎల్లయ్య, వినీత్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుద్ఘాతంతో మృతి చెందిన యువకుడు



**వైరా, ఆగస్ట్10,ప్రభాతవార్త:** మూత్ర విజర్జన చేస్తూ యువకుడు విద్యుత్‌షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన సంఘటన వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో జరిగింది. బూరుగు సురేష్(29)బిఫార్మసి చదివి ఐటిలో శిక్షణ పొంది హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అతని సమీప బంధువు ఒకరు మృతి చెందగా స్వగ్రామానికి వచ్చిన సురేష్ గత ఆదివారం మోటార్‌సైకిల్‌పై హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యాడు. తాను రూమ్‌కి వెళ్లినట్టు తండ్రి బాలకోటి ఫోన్ చేసి సురేష్ చెప్పాడు. అదే రోజు ఫ్రెండ్‌షిప్‌డే కావడంతో అతని స్నేహితుడు ఫోన్ చేయగా రూమ్ నుండి బయటికి వెళ్లిన సురేష్ యూసఫ్‌గూడలో రాత్రివేళ రోడ్డు ప్రక్కన మోటార్‌సైకిల్ ఆపి మూత్రవిసర్జన చేస్తుండగా విద్యుత్‌షాక్ తగిలి తీవ్రంగా గాయపడి అక్కడే పడిపోయాడు. సురేష్ మూత్రవిసర్జన చేసే ప్రదేశంలో 11 కెవి అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్ ఉండటంతో అతనికి విద్యుత్‌షాక్ తగిలిన వెంటనే లైన్‌ట్రిప్ అయింది. సబ్ స్టేన్‌లో ఉన్న సిబ్బంది ఐదు నిముషాల తర్వాత మరల లైన్‌ఆన్ చేశారు. అక్కడే పడిపోయి ఉన్న సురేష్‌కు మరోసారి విద్యుత్‌షాక్ తగిలి మరల విద్యుత్‌లైన్ ట్రిప్ కావడంతో లైన్ చెకింగ్‌కు వచ్చిన విద్యుత్‌శాఖ ఉద్యోగులు గాయపడిన సురేష్‌ని గమనించి ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని మృతదేహాన్ని స్వగ్రామమైన విప్పలమడక తీసుకురాగా తల్లిదండ్రులు బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో 250 మందికి అన్నదానం




**వైరా, ఆగస్ట్10,ప్రభాతవార్త:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్‌తోటకూర ఆధ్వర్యంలో గడిపూడి జివి.సుబ్బారావు సతీమణి జమునరాణి పుట్టినరోజు సందర్భంగా అన్నం ఫౌండేషన్ నందు 250 మందికి అన్నదానం నిర్వహించారు. క్లబ్ సభ్యులందరూ జమున రాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తోటకూర శ్రీకాంత్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా 250మంది అభాగ్యులకు అన్నం పెట్టడం సంతోషదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్, జివి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కొనిజర్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి సూరజ్

**కొణిజర్ల ఆగస్టు 10 ప్రభాత వార్త :** కొనిజర్ల నూతన ఎస్సైగా జి సూరజ్ శనివారం ఉదయం 10:10 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖలో జరిగే సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చి కొణిజర్ల పోలీస్ స్టేషన్కు ఎస్హెచ్ఓ గా బాధ్యతలు చేపట్టగా, సిబ్బంది ఘన స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వరకు విధులు నిర్వర్తించిన ఎస్సై శంకర్ ను ఖమ్మం సిపి ఆఫీస్ కు అటాచ్ పై వెళ్ళినారని తెలిపారు.

# ఘనంగా ఎంపిపి,జట్పీటిసి, ఎంపిటిసి సభ్యులకు సన్మానం

**పెనుబల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఇటీవల పదవీ కాలం ముగిసిన పెనుబల్లి మండల ఎంపిపి, జట్పీటిసి, ఎంపిటిసి సభ్యులను సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శనివారం సన్మానించారు. వియం. బంజర్‌లోని సప్తపది ఫంక్షన్ హాల్ నందు జరిగిన సన్మాన కార్యక్రమానికి ఇటీవల పదవీ కాలం ముగిసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, సండ్ర వెంకట వీరయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాప్రతినిధులను ఎలా గౌరవించిందో, అభివృద్ధి పనులు చేయడం ద్వారా ప్రజాప్రతినిధులు ఎంత గుర్తింపు తెచ్చుకున్నారో అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు. 60 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ సీతారామ ప్రాజెక్టును నిర్మించాలనే ఆలోచన ఎందుకు చేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును చేపట్టి సగానికిపైగా పనులు పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఎన్నికల నియమ నిబంధనల వలన ప్రారంభించలేకపోయిన సీతారామ ప్రాజెక్టును నేటి ప్రభుత్వం మేము పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటూ ప్రారంభోత్సవాలకు సిద్ధమవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎంపిపి, జట్పీటిసిలుగా, ఎంపిటిసీలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మనకిచ్చిన గౌరవం మరి ఎవరికీ దక్కదన్నారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ నాయకుల మధ్య సమన్వయంతో నియోజకవర్గంలోని ఐదు ఎంపిపిలు, ఐదు జట్పీటిసిలను గత మూడు పర్యాయాలుగా గెలుచుకున్నామని, ప్రజలు మన మీద నమ్మకంతో గెలిపించినందుకు అభివృద్ధి పనుల ద్వారా వారి ఋణం తీర్చుకున్నామన్నారు. ఇప్పటివరకు నా వెంట ఉన్న ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ పథకాలను అశ్రద్ధ చేస్తే సహించేది లేదని, భవిష్యత్తులో ప్రజల సంక్షేమం కొరకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పదవీ కాలం ముగిసిన జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్యా వినీల్, వైస్ ఎంపిపి నరుకుళ్ళ కస్తూరి, ఎంపిటిసి సభ్యులు చెలికాని జ్యోతి, రావూరి రత్నకుమారి, నారుమళ్ళ లక్ష్మీబాబు, కనగాల సురేష్‌బాబు, కాకాటి నిర్మలజ్యోతి, బెల్లంకొండ హైమావతి, చీపి లక్ష్మీకాంతమ్మ, కోఆప్షన్ మెంబర్ గౌస్, నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, కార్యదర్శి భూక్యా ప్రసాద్, కల్లూరు మాజీ ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, కారాయిగూడెం సొసైటీ అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి మండల మాజీ కన్వీనర్ సోమరాజు శివరామ ప్రసాద్, మండల నాయకులు, మాజీ సర్పంచ్‌లు చెలికాని నీలాద్రిబాబు, సూరపురెడ్డి కిరణ్‌రెడ్డి, ఆళ్ళ అప్పారావు, గోదా చెన్నారావు, తాళ్ళూరి శేఖర్‌రావు, బెల్లంకొండ చలపతిరావు, తడికమళ్ళ శేఖర్, శీలం వెంకటేశ్వరరావు, నరుకుళ్ళ రాధాకృష్ణ, యామర్తి కోటేశ్వరరావు, గాయం వెంకటేశ్వరరావు, చిలుకూరి వెంకట రామారావు, ఏట్కూరి చిన్నబాబు, పంతులు నాయక్, ఆవిటి మారేశ్వరరావు, తడికమళ్ళ తాతారావు, కాకాటి ప్రకాష్, రేగుముడి అప్పయ్య, బాలకృష్ణ, వాంకుడోత్ మురళి తదితరులు పాల్గొన్నారు.





## దేవుడు వరమిచ్చినా.. అధికారులు వరం ఇవ్వడం లేదు..

**కల్లూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని సుమారు 50 వేల హెక్టార్ల సాగు భూమి ఎన్ఎస్‌పి కెనాల్‌పై ఆధారపడి ఉంది. ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా కురవడంతో, సాగర్ ఆయకట్టు రైతులు కూడా నాట్లు వేయడం, వరి విత్తనాలు చల్లటం వ్యవసాయమును ముమ్మరం చేయడం జరుగుతుంది. ఈ సీజనల్ వర్షాల కారణంగా వరి పంటలు కూడా ఎటువంటి క్రిమీ సంహారక మందులు లేకుండా ఏపుగా పెరుగటం జరుగుతుంది. మధ్యలో ఈ వర్షాలు గ్యాప్ ఇవ్వడంతో మెరక పొలములు, చెరువులు ఆధారం లేని భూములు, వేసిన ఈ పంట ఎర్రబడటం, ఈ సంవత్సరం వర్షాలు అనుకూలించకపోవడంతో, డ్యాములన్నీ పొంగి పొర్లుతూ, సాగర్ నీటిని కూడా గోదావరికి వదలటం జరుగుతుంది. ఆ నీటిని సాగర్ ఎడమ కాలువ నుండి పాలేరు 50 నెంబర్ వరకు, నీటిని విడుదల చేయడం వల్ల సాగర్ ఆయకట్టు రైతులు, మిగిలిన భూములను కూడా సాగులోకి తెచ్చుకునే అవకాశం ఉన్నందు వలన సాగర్ నీటిని విడుదల చేయాలని, దేవుడు వరమిచ్చినా, అధికారులు స్పందించడం లేని కల్లూరు మండల సాగర్ ఆయకట్టు రైతులు వాపోతున్నారు. కల్లూరు, పెనుబల్లి మండల రైతులు అధిక సంఖ్యలో కూడా సాగర్ ఆయకట్టు భూముల్లో ఉండటం వలన మంత్రులు ఉన్నాగాని, పట్టించుకోవడం లేదని రెండు మూడు రోజుల్లో సాగర్ నీరు రాకుంటే, నీటి పారుదల శాఖ కార్యాలయం ముందు ధర్నా చేయుటకు మేము సిద్దంగా ఉన్నామని తెలిపారు.



## గురుకులం తల్లిదండ్రుల సమావేశంలో సమస్యల వెల్లువ

**కల్లూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

కల్లూరు గురుకుల పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఇంఛార్జి ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ పలు సమస్యలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్ళారు. మరుగుదొడ్డి సౌకర్యం, నిర్వహణ సక్రమంగా లేదని, మరుగుదొడ్లకు నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు చదువు విషయంలో కూడా పూర్తి స్థాయిలో విద్య రావడం లేదని, మెనూ పాటించడం లేదని, భోజనంలో పురుగులు, రాళ్ళు, మెరిగెలు వస్తున్నాయని, రాత్రి పూట తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు జరగడం లేదని, క్రమశిక్షణ లేకుండా పోతున్నాయని, వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడం లేని, బ్లీచింగ్ ఆవరణలో చల్లడం లేదని, దోమలు, ఈగలు విపరీతంగా పెరుగుతున్నాయని, పరిసరాల పరిశుభ్రత పాటించడం లేదని, అదే విధంగా ఆవరణలో కోతుల భయంతో విద్యార్థులు జంకుతున్నారని వెల్లడించారు. సమస్యలన్నీ పరిష్కరించాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కమిటి శ్రీనివాసరావు, బాబురావు, అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేగా రాగమయి గెలిస్తే తిరుపతికి పాదయాత్రగా వెళ్ళిన యువకులు

**తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

అసెంబ్లి ఎన్నికల సమయంలో మట్టా రాగమయి దయానంద్ విజయం సాధిస్తే తిరుపతికి పాదయాత్ర చేసి మొక్కులు చెల్లించుకుంటామని



మొక్కుకోవడంతో శనివారం తెల్లవారుఝామున ఏడుగురు పాదయాత్ర ప్రారంభించారు. మండల పరిధిలోని గొల్లగూడెంకు చెందిన ముత్తారెడ్డి ఆధ్వర్యంలో యువకులు పాదయాత్ర కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మట్టా



రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షా కాలం కావడంతో అవసరమైతే వాయిదా వేసుకోమని సలహా ఇచ్చారు. దీంతో వారు ససేమిరా అనడంతో పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. ఈ సందర్భంగా గొల్లగూడెం మాజీ సర్పంచ్ దుండేటి శాంతాకుమారి, మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, ముత్తారెడ్డిలు ఎమ్మెల్యేను సన్మానించారు.

## తల్లాడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో పొట్టేటి బ్రహ్మారెడ్డి

**తల్లాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త**

తల్లాడ మండల యువజన కాంగ్రెస్ విభాగం అధ్యక్షుడిగా నారాయణపురం గ్రామానికి చెందిన పొట్టేటి బ్రహ్మారెడ్డి బరిలో నిలిచారు. యువజన కాంగ్రెస్ ఎన్నికను కాంగ్రెస్ ప్రజాస్వామ్యహితంగా ఎన్నిక జరిపేందుకు కాంగ్రెస్ సిద్ధమవ్వగా ఈ నెల 14 నుండి సెప్టెంబర్ 14 వరకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పొట్టేటి బ్రహ్మారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రతిపాదించారు. బ్రహ్మారెడ్డి సతీమణి మొన్నటి వరకు తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తనను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపిస్తే యువజన విభాగానికి గుర్తింపు తీసుకొస్తానని అన్నారు.



# స్మితసబర్వాల్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగ డిమాండ్

*నేలకొండపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

దివ్యాంగుల హక్కులను అపహస్యం చేస్తూ హేళనగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగ డిమాండ్ చేసారు. దివ్యాంగుల హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆయన చెప్పారు. గత నాలుగు రోజులుగా దివ్యాంగులు చేస్తున్న నిరసనదీక్షల ఆందోళనను ఖమ్మం సిపి దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన చెప్పారు. దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన



దీక్షా ఆందోళనా శిబిరంను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగ, ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్‌శ్రీనివాస్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షా శిబిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం నాయకులు ఎర్రం రామారావు, పొట్టపింజర కోటేశ్వరరావు, ఏసు, లక్ష్మయ్య, పి.పుల్లయ్య, వెంకన్న, బచ్చలకూరి పుల్లయ్య, ఎం.రవికుమార్, ఎస్‌కే.వాయిద, నాగేశ్వరరావు, నాగయ్య, శ్రీను, చందు, దేవసహాయం, కొరివి వీరన్న, తేజావత్ వెంకటేతేజ తదితరులు పాల్గొన్నారు.




## తాళ్ళగూడెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన శిల్ప

*కామేపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*



అటవీ శాఖ బదిలీలో భాగంగా సత్తుపల్లి రేంజ్ పరిధిలో గల గొల్లగూడెం సెక్షన్ నుంచి బదిలీపై కామేపల్లి మండల తాళ్ళగూడెం సెక్షన్ ఆఫీసర్‌గా డి.శిల్ప నియమితులైయ్యారు.ఆమె శనివారం బాధ్యతలు స్వీకరి ంచారు .అనంతరం సెక్షన్ పరిధిలో గల 5బీట్లకు సంబంధించిన రికార్డులను, మెజర్మెంట్ బుక్‌లను తని ఖీ చేసి సెక్షన్ పరిధిని పరిశీ లి ంచి ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు గురించి పోడు భూముల గురించి అడిగి తెలుసుకున్నారు.


# రామకృష్ణాపురం వాసి దీవెల నిరంజన్‌రావుకు డాక్టరేట్

## హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు,యువజనులు

*కామేపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన దీవెల నిరంజన్‌రావు డాక్టరేట్‌ను సంపాదించారు.అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... స్కాలర్ నిరంజన్‌రావు ఐఐటీ ఢిల్లీ నుండి డాక్టరేట్ సంపాదించారు.విశేషమైన విజయంలో దీవెల రామనర్సయ్య కుమారుడు నిరంజన్‌రావు దీవెల ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐటీ) నుండి డాక్టరేట్ పొందారు.సంస్థ యొక్క 55వ,స్నాతకోత్సవం సందర్భంగా ఈ డిగ్రీని ప్రదానం చేశారు.డాక్టర్ నిరంజన్‌రావు డాక్టోరల్ వర్క్ టెక్నో ఎకనామిక్స్ ఆఫ్ రెన్యూవబుల్ ఎనర్జీ బెస్ట్ హైబ్రిడ్ సిస్టమ్స్ ఫర్ కమర్షియల్ అప్లి కేషన్స్ పై దృష్టి సారించారు.ఇది నేటి ప్రపంచంలో వాతావరణ మార్పు, ఇంధన స్థిరత్వంతో ముడిపడి ఉన్న ముఖ్యమైన అంశం.సౌర, గాలి బయోమాస్ వంటి వివిధ పునరుత్పాదక ఇంధన వనరులను ఆర్థికంగా లాభదాయకమైన పద్దతిలో వాణిజ్య సంస్థల శక్తి డిమాండ్లను తీర్చడానికి రూపొందించబడిన హైబ్రిడ్ సిస్టమ్లలో ఏకీకరణపై అతని పరిశోధన ముఖ్యమైన అంతర్దృష్టులను అందిస్తుంది.





**- పరివర్తన పరిశోధన :**

డాక్టర్ నిరంజన్ పరిశోధన వాణిజ్య సెట్టింగ్‌లలో పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను అమలు చేయడంలో సాంకేతిక, ఆర్థిక సవాళ్ళను పరిష్కరిస్తుంది.వివిధ హైబ్రిడ్ సిస్టమ్ కాన్ఫిగరేషన్లను పరిశీలించడం ద్వారా అతని పని ఖర్చు ప్రయోజన విశ్లేషణలు, కార్యాచరణ సామర్థాల యొక్క సమగ్ర విశ్లేషణను అందిస్తుంది.ఇది మరింత స్థిరమైన వ్యాపార పద్దతులకు మార్గం సుగమం చేస్తుంది.వ్యాపారాలు ఇంధన వినియోగం, స్థిరత్వాన్ని ఎలా చేరుకుంటాయనే దానిపై అతని పరిశోధనలు గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి సిద్దంగా ఉన్నాయి.ఎ జర్నీ ఆఫ్ డెడికేషన్ ఈ అకాడమిక్ మైలురాయికి నిరంజన్‌రావు ప్రయాణం ఎడతెగని అంకితభావం కృషితో కూడుకున్నది.ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం రామకృష్ణాపురంలో పెరిగిన ఆయన ఎప్పుడూ చదువుపై మక్కువతో పాటు మార్పు తీసుకురావాలనే నిబద్దతతో ముందుకు సాగుతున్నారు.అతని కుటుంబం నిరంతర మద్దతు ప్రేరణకు మూలం. భారతదేశంలోని అగ్రశ్రేణి ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్‌లలో ఒకటి నుండి గ్రాడ్యుయేట్ చేయడం అంటే చిన్న విషయం కాదు.ఐఐటీ ఢిల్లీలోని కఠినమైన విద్యావరమైన వాతావరణం, నిరంజన్ పట్టుదల కలిసి ఈ చెప్పుకోదగ్గ విజయానికి దారితీసింది.సైన్స్ అండ్ టెక్నాలజీకి గణనీయమైన కృషి చేయాలని కలలు కనే ఈ ప్రాంతంలోని అనేక మంది యువ ఔత్సాహికులకు అతని విజయగాధ ఒక ప్రేరణ.కమ్యూనిటీ ప్రైడ్ డాక్టర్ నిరంజన్ సాధించిన వార్త స్థానిక కమ్యూనిటీలో అపారమైన గర్వం, ఆనందాన్ని పొందింది అతని ఘనత కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు... ఈ ప్రాంతంలో ఉన్న సామర్థ్యానికి నిదర్శనం.యువ విద్యార్థులు, పండితులకు ఇలాంటి ఎత్తులను చేరుకోవాలని ఆ

**కాంక్షించే వారికి ఇది ఆశ ప్రేరణగా ఉపయోగపడుతుంది.**

**- తీర్మానం :**

డాక్టర్ నిరంజన్‌రావు దీవెల సాధించిన విజయం రామకృష్ణాపురంతో పాటు ఖమ్మం జిల్లా మొత్తానికి గర్వకారణం.పునరుత్పాదక శక్తిలో అతని పని స్థిరమైన భవిష్యత్తు కోసం వాగ్దానం చేయడమే కాకుండా ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో విద్యా, శాస్త్రీయ సాధనల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది.సంఘం నిరంజన్‌ను అభినందిస్తుంది.పునరుత్పాదక ఇంధన రంగంలో అతని భవిష్యత్ సహకారాల కోసం ఎదురుచూస్తోంది.దీవెల నిరంజన్‌రావుకు డాక్టరేట్ లభించడం పట్ల రామకృష్ణాపురం గ్రామస్తులతో పాటు, మండల వాసులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, రైతులు, యువజనులు పేరసాని సందీప్, బైరోజు శ్రీనివాసచారి తదితరులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.

## కల్లూరు అప్పయ్య లఘు చిత్రం ట్రైలర్ విడుదల

*కామేపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*

ఖమ్మం వికాస వేదిక అధికార ప్రతినిధి కొత్తపల్లి కృష్ణారావు సోదరుడు కొత్తపల్లి శేషు కథ మాటలు స్క్రీన్ ప్లేతో పాటు దర్శకత్వం వహించిన కల్లూరు అప్పయ్య లఘు చిత్రం శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో పైడి జైరాజ్ థియేటర్‌లో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంచాలకులు మామిడి హరికృష్ణల చేతుల మీదుగా ట్రైలర్ విడుదల అయ్యింది.తెలుగు వన్ కం ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌లో చూడవచ్చునని కృష్ణారావు తెలిపారు.

## సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వాయినాడు వరద బాధితులకు సహాయ నిధి సేకరణ

*కామేపల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండలం ముద్దులపల్లి గ్రామంలో కేరళ రాష్ట్రంలో వాయినాడు వరద బాధితుల సహాయ నిధి సేకరణ కార్యక్రమాన్ని సీపీఎం పార్టీగ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ,మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, శాఖ కార్యదర్శి అడప ఉపేందర్, గుండా వెంకటరెడ్డి, అడపా రామనాథం, రామాచారి, వెంకటాచారి, కుందూరు వెంకటరెడ్డి, సకినాల శ్రీనివాస్, మేడా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ చిత్రపటానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘన నివాళి

*కొనిజర్ల, ఆగస్టు 10,, (ప్రభాతవార్త :*

మండలంఓలని పల్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు మాచర్ల మల్లికార్జున్ చిత్రపటానికి వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ప్రథమ వర్ధంతిని వారి గృహంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల రంగారావు, బి రాజా, కట్ల సంతోష్, కోసూరి శ్రీనివాసరావు, సూరంపల్లి రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మల్లికార్జున్ చిత్రపటానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘన నివాళి

*కొనిజర్ల, ఆగస్టు 10,, (ప్రభాతవార్త :*


మండలంఓలని పల్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు మాచర్ల మల్లికార్జున్ చిత్రపటానికి వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ప్రథమ వర్ధంతిని వారి గృహంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల రంగారావు, బి రాజా, కట్ల సంతోష్, కోసూరి శ్రీనివాసరావు, సూరంపల్లి రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ ఖమ్మం

**ఆన్‌లైన్‌లో గంజాయి రవాణా**
**ఖమ్మంలో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
గంజాయి రవాణాకు కేంద్రంగా కొనసాగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆన్‌లైన్‌లో హెరాయిన్ మత్తు పదార్థా రవాణాతో మారోమారు సంచలనం సృష్టిస్తోంది. ఖమ్మంకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డార్క్‌వెబ్ ద్వారా హెరాయిన్ డ్రగ్స్‌ను ఆర్డర్ చేయడం ఆర్డర్ చేసిన దానిని ఆన్‌లైన్‌లో ఆ డ్రగ్‌ను డెలవరీ చేస్తుండగా పోలీసులు రెండు రోజుల క్రితం పట్టుబడటం సంచలనం సృష్టిస్తోంది. ఈ సంఘటన గురువారం ఖమ్మంలో చోటు చేసుకోగా పోలీసులు ఈ విషయాన్ని బహిర్గతం చేశారు. ఖమ్మంలోని రోటరీనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డ్రగ్స్‌కు బానిసగా మారి గత నెల జులై 31న డార్క్ వెబ్ ద్వారా డ్రగ్‌ను ఆర్డర్ చేశాడు. నిఘా ఆధారాలతో పట్టుబడకుండా డ్రగ్స్‌కోసం నిఘా విభాగాలకు దొరక్కకుండా క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేశారు. ఈ డ్రగ్‌ను స్పీడ్ పోస్టులో న్యూస్ పేపర్‌లో చుట్టి కవర్‌లో ఉన్న డ్రగ్‌ను డెలవరీ చేస్తున్న క్రమంలో హైద్రాబాద్‌కు చెందిన నార్కొటిక్ నిఘా విభాగానికి చెందిన బృందంతో ఖమ్మం పోలీసులు పట్టుకున్నారు.

ఇప్పటికే చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి గంజాయిని భద్రాచలం మీదుగా కొత్తగూడెం ఖమ్మం నుంచి హైద్రాబాద్‌కు అక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు డ్రగ్స్ ముఠా చాకచక్యంగా రవాణా చేస్తుంది. పోలీసులు వలపన్ని పట్టుకుంటున్నప్పటికీ వారు కళ్లు కప్పి రకరకాల మార్గాల ద్వారా రవాణా చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఉన్నప్పటికీ వాటిని దాటి రవాణా చేయడం గమనార్హం. గంజాయి రవాణాను అరికట్టడంలో తలమునకలై ఉన్న పోలీస్‌శాఖకు ఆన్‌లైన్‌లో డ్రగ్స్ సరఫరా ఓ సవాల్‌గా మారింది. గంజాయి రవాణా ఒక వైపు జరుగుతుండగా మరోవైపు ఆన్‌లైన్‌లో డ్రగ్స్ సరఫరా జరగడం విస్మయాన్ని కలిగిస్తోంది. జిల్లా ప్రజలు సైతం ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. రకరకాల ఏజెన్సీల ద్వారా ఆన్‌లైన్‌లో వస్తువుల రవాణా పంపిణీ సరఫరా జరుగుతుంది. ఇప్పటి వరకు జిల్లాలో గంజాయి రవాణా చేస్తున్న కేసులు మినహా మిగిలిన డ్రగ్స్ వ్యవహారం బహిర్గతం కాలేదు. ఇప్పటికే డ్రగ్స్‌కు బానిసైన యువత ఉమ్మడి జిల్లాలో పోలీసులకు చిక్కుతున్నారు. ఆన్‌లైన్‌లో డ్రగ్స్ సరఫరా వ్యవహారాన్ని పోలీసులు సవాల్‌గా స్వీకరించి నిఘాను పటిష్టం చేయాలని రవాణా ఏజెన్సీ సంస్థలపై గట్టి నిఘాను ఏర్పాటు చేస్తే ఆన్‌లైన్ డ్రగ్స్ వ్యవహారాన్ని పోలీసులు నిరోధించవచ్చు.







## ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేసినందుకు అభినందనలు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామీణ ప్రాంతాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను పండుగ వాతావరణంలో జరుపుకుని ఆదివాసీల ఐక్యతకు నాంది పలికేలా కార్యక్రమం నిర్వహించుకోవడం గొప్ప విషయమని, ఈ సందర్భంగా ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న యూనిట్ అధికారులకు, సిబ్బందిచి ఆదివాసీ పెద్దలకు, వివిధ గిరిజన సంఘ నాయకులకు, యువతకు ప్రత్యేక శుభాభినందనలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి నియమించబడ్డ ఐటిడిఏ అధికారులు, ఆదివాసీ గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు, తక్కువ సమయంలోనైనా వారికి అప్పగించిన పనిని చాలా బాధ్యతగా నిర్వహించారని, వేడుక నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారని అన్నారు. శుక్రవారం మహనీయుల విగ్రహాలకు శ్రద్ధాంజలి ఘటించిన దగ్గర నుంచి ఆదివాసీ భవనంలో నిర్వహించే కార్యక్రమానికి వివిధ సంస్కృతిక బృందాలతో కన్నుల పండుగల నృత్యాలతో ఐక్యమత్యంగా కలిసి వచ్చి అతిథుల ప్రసంగాన్ని బాధ్యతగా వీక్షించి, వారిలోని ఉత్సాన్ని తెలపడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు. ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో ఆదివాసీల ఐక్యతను చాటుకుంటూ ముందుకు సాగాలని, మహనీయుల ఆశయాలను పోరాటాల స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆయన కోరారు.



## న్యాయవాదులకు క్రికెట్ పోటీలు

**ఖమ్మంలీగల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
ఆగస్టు 15న పురస్కరించుకొని న్యాయవాదులకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నెరెళ్ల శ్రీనివాసరావు ఎ.యుగంధర్ ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ పోటీలను సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలను జిల్లా ఎస్సి ఎస్టి న్యాయమూర్తి డి.రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ పోటీలో నాలుగు జట్లు పోటీ పడ్డాయి. ఈ క్రికెట్ పోటీలకు ఆర్గనైజర్స్‌గా తన్నీరుపాపయ్య, గద్దల దిలిప్,బిక్కా శ్రీనివాసరావు, పబ్బతి రామబ్రహ్మం వ్యవహరించారు.

## విద్యుత్ శాఖ పొలంబాట అవగాహన

**రఘునాథపాలెం ఆగస్టు 10, ప్రభాతవార్త**



జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ అల్లబోయిన సురేందర్ ఆదేశాల మేరకు శనివారం క్షేత్రస్థాయి పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఇ నంబూరి రామారావు ఆధ్వర్యంలో మంచుకొండ సెక్షన్ పరిధిలోని ఈర్లపుడి, దొనబండ గ్రామాల్లో సన్న, చిన్నకారు రైతులకు విద్యుత్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. వ్యవసాయ మోటర్ల వద్ద కెపాసిటర్ వాడకం వాటి ఉపయోగాలు ప్రాముఖ్యతను వివరిస్తూ ఆటో స్టార్టర్లను తీసివేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం ఏడిఇ ఎం.సం జీవకుమార్, మంచుకొండ ఏఇ పోలూరు సతీష్ వ్యవసాయ వినియోగదారులు పాల్గొన్నారు.

# దారుణం నాటికను తిలకించిన మంత్రి తుమ్మల



**ప్రేక్షకులను ఆలోచింపచేసిన నాటికలు**

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు శనివారం రాత్రి నిర్వహిస్తున్న నెలనెలా వెన్నెల 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీల రెండో రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. దారుణం నాటికను పూర్తిగా తిలకించి నేను నాటక అభిమానినని అద్భుతమైనటువంటి నాటికలకు ఎంపిక చేసి మన ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తున్నందుకు నెలనెలా వెన్నెల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సినీ నటులు ఖమ్మంజిల్లా ముద్దు బిడ్డ శ్రీనివాస్‌రెడ్డి వెన్నెల కార్యక్రమానికి హాజరయ్యారు. దారుణం నాటిక బృందానికి పారితోషికం అందజేశారు. కళాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలనెలా వెన్నెల కార్యక్రమంలో గతంలో నేను పాల్గొన్నాను. మంత్రితో పాటు కూర్చొని నాటిక చూడటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అద్భుతమైన సందేశంతో సోషల్ మీడియాలో స్వేచ్ఛ ఉన్నది కదా అని హద్దులు దాటి ప్రవర్తించవద్దని అది ప్రమాదాలకు దారి తీస్తుందని ఈనాటిక తేటతెల్లం చేసిందన్నారు.





ఇటువంటి సందేశాత్మకమైన నాటికలను ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ఏడు సంవత్సరాలుగా నిర్విరామంగా తపస్సులాగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఇంత గొప్ప కార్యక్రమం నా ఖమ్మం గడ్డ మీద జరుగుతున్నందుకు నేను ఎంతో గర్విస్తున్నానని అన్నారు. ఇంత చక్కటి అవకాశం కల్పించినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. కళాకారులు సందర్భించి దారుణం అందిన ఆకాశం, సంపద నాటికలు ప్రేక్షకులను ఆలోచింపచేశాయి.

## నేడు జిల్లాలో ముగ్గురు మంత్రులు పర్యటన

**జూలూరుపాడు, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**
జిల్లాలో ఆదివారం నాడు ముగ్గురు మంత్రులు పర్యటించనున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాలశాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఉదయం 9.30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో ముగ్గురు మంత్రులు బయల్దేరుతారు. 10.30 గంటలకు ములకపల్లి మండలం పూసుగూడెం గ్రామానికి చేరుకుంటారు. 10.50 గంటల నుంచి 11.30 గంటలకు సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్‌హౌస్ రెండో పంప్‌ను ట్రైయల్ రన్ వేసానతరు. 11.30 గంటలకు పూసుగూడెం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయల్దేరి 11.40 గంటలకు కమలాపురం గ్రామానికి చేరుకుంటారు. 11.45 నుంచి 12.30 గంటల వరకు సీతారామా ప్రాజెక్టు మూడో పంప్‌హౌస్ ట్రైల్ రన్ ప్రారంభిస్తారు. అనంతరం 12.30 గంటలకు కమలాపురం గ్రామం నుంచి 12.50 గంటలకు రోడ్డు మార్గం ద్వారా ఖమ్మంకు బయల్దరి వెళ్తారు. అక్కడే జరిగే కార్యక్రమాల్లో ముగ్గురు మంత్రులు పాల్గొంటారు.

## నూతనంగా నిర్మిస్తున్న జీఎం కార్యాలయం పనులను పర్యవేక్షించిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, ఆగస్టు 10 – ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని శ్రీ ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్ వద్ద నిర్మిస్తున్న జీఎం కార్యాలయం, ఏరియా వర్క్‌షాప్‌లలో జరుగుతున్న సివిల్ పనులను సంబంధిత అధికారులతో ఏరియా జీఎం శాలెంరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, అధికారులు శ్రీకాంత్, అనీల్, శంకర్, మురళి, శేషశ్రీ, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.